ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

8.7.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 36 | పేజీలు : 14 Pages : 14 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



# మొక్కలు నాటి సంరక్షించాలి

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

- వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం
- వనమహోత్సవలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 7:** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంర క్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా

మిగతా 2 లో



## ఐసెట్ ఫలితాలు విడుదల

90.83శాతం అర్హత

02



## ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని

విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా?

04

## ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి



క్రీడా వసతులకు నిధులు కేటాయించండి
కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సీఎం వినతి

# కౌన్ బనేగా? బీజేపీ దేశ్‌కి నేత!?



కమల సింహాసనంపై 'త్రిశక్తుల' కన్ను?

04

# అబద్ధాలతో సీఎం కాలక్షేపం



- గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సీఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

03



# నీ కొడుకు తలరాత ఇలానే రాస్తావా?

- సూసైడ్ నోట్‌లో దేవుడిని ప్రశ్నించిన యువకుడు
- కాశీలో దహనం చేయండి
- వేములవాడలో ఓ యువకుడి బలవన్మరణం

**సిరిసిల్ల, జూలై 7:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్(23) అనే యువ కుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని

మిగతా 3 లో

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

## బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శలు

పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు.





## 'హితీక్ష' మర్డర్ మిస్టరీ వీడిందా!?

'పాప హంతకురాలు' అరెస్ట్, రిమాండ్‌లో నిజమెంత?

06

# తెలంగాణ కేసీఆర్ జాగీరా



- ఎందుకీ అహంకారం
- మీడియాపై దాడి చేస్తే సహించం
- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

మిగతా 3 లో

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# మహిళా స్వయం సహాయక గ్రూపుల బీమా

## ప్రమాద బీమాపథకం పొడిగిస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, జూలై 7:** మహిళా స్వయం సహాయక సభ్యుల ప్రమాద బీమా పథకంపై తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సభ్యుల ప్రమాద బీమా పథకాన్ని 2029 వరకు పొడిగించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్త్రీ నిధి ద్వారా బీమా అమలుని కొనసాగించాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు- తర్వాత అమల్లోకి ప్రమాద బీమా వచ్చింది.ప్రమాదవశాత్తూ మరణించిన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రూ.10 లక్షల వరకు బీమాని ప్రభుత్వం అందజేస్తోంది. కష్టకాలంలో కుటుంబాలకు భరోసాగా ప్రమాద బీమా ఉంటుంది. ఇప్పటికే 409 మందికి రేవంత్ ప్రభుత్వం ప్రమాద బీమా మంజూరు చేసింది. ప్రమాద బీమా ఇస్తున్న ధీమాతో ఎస్‌హెచ్‌జీలో మహిళలు చేరుతున్నారు. ఇప్పటి వరకు 1.67 లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఈ నేపథ్యంలోనే ప్రమాద బీమాను మరో నాలుగేళ్ల పాటు- పొడగిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

# ఐసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూలై 7:** తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించిన ఈ పరీక్షకు సంబంధించి ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నంబర్ ఎంటర్ చేసి తాము సాధించిన మార్కులు, ర్యాంక్‌లను తెలుసుకోవచ్చు. తెలంగాణ ఐసెట్ పరీక్షకు మొత్తంగా 71,746 మంది దరఖాస్తు చేయగా.. 64,938మంది హాజరయ్యారు. వీరిలో 58,985మంది (90.83శాతం) అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. క్వాలిఫై అయిన వారిలో 30,989 మంది అమ్మాయిలు ఉండగా.. 27,998 మంది అబ్బాయిలు ఉన్నారు.

# గ్రూప్-1 పై వాదనలు పూర్తి

**హైదరాబాద్, జూలై 7:** తెలంగాణ గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సుదీర్ఘ వాదనల అనంతరం న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మెయిన్స్ పత్రాలు పునఃమూల్యాంకనం చేయాలని పిటిషనర్లు కోరారు. లేదంటే మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు గతంలో గ్రూప్-1 నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ రాజేశ్వరరావు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్టేను ఎత్తివేయాలని కోరుతూ ఉద్యోగాలకు ఎంపి-కై-న కొందరు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు.

# ఓయూ క్యాంపస్‌లో 10న జాబ్ మేళా

**హైదరాబాద్, జూలై 7:** ఉస్మానియా యూనివర్సిటీలోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనుంది. ఉస్మానియా యూనివర్సిటీ- ఆర్ట్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. మెడ్ ప్లస్ ఫార్మసీలోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్‌లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు. డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతీ యువకులకు 18 నుండి 30 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.12వేల నుండి రూ.25 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాల కోసం మరిన్ని వివరాలకు సాయి శైలేష్, హెచ్ ఆర్ (ఫోన్ నెంబరు 9666662481) ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో వద్ద నేరుగా జూలై 10న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

# అక్బరుద్దీన్‌కు హైడ్రా మినహాయింపులా?

## బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శలు



**హైదరాబాద్, జూలై 7:** పాతనగరంలోని సల్కం చెరువు భూమిలో మజ్లిస్ పార్టీ శాసనసభాపక్షం నాయకుడు అక్బరుద్దీన్ ఒవైసీ అక్రమంగా నిర్మించిన కళాశాల భవనానికి హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ఒక న్యాయం పేదలకు మరో న్యాయమా? అని ఆయన సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కళాశాల నిర్మించిన విషయం వాస్తవమేనని, అయితే అందులో పది వేల మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ప్రభుత్వం చెప్పడం విస్మయం కలిగిస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు, చెరువు శిఖం భూములను పేద, మధ్య తరగతి ప్రజలు సంపాదించిందంతా పోసి ఖరీదు చేస్తే, వారి ఇండ్లను ఎందుకు కూల్చి వేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్‌కు ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ మార్క్ పాలన అని ఆయన ప్రశ్నించారు. చెరువు భూమిలో భవనాన్ని నిర్మించినందున వేరే భవనానికి కళాశాలను మార్చుకోవాలని సూచన ఎందుకు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేదల విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న హైడ్రా అధికారులు అక్బరుద్దీన్ అక్రమ భవనాన్ని కూల్చేందుకు రంగంలోకి ఎందుకు దిగడం లేదని ఆయన నిలదీశారు. అందరికీ ఒకే న్యాయం అందిస్తే అక్బరుద్దీన్‌కు చెందిన కళాశాల భవనాన్ని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు. అక్బరుద్దీన్ ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, అనుచరులు దాదాగిరి చేసినా, చివరకు విద్యుత్తు బిల్లులు చెల్లించకపోయినా, తీవ్రవాదులకు ఆశ్రయం ఇచ్చినా ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టకపోతే తామే రంగంలోకి దిగి కూల్చివేస్తామని ఆయన హెచ్చరించారు. మీడియా సంస్థలపై బిఆర్‌ఎస్ దాడులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని, ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని రామచందర్ రావు డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

మొదటి పేజీ తరువాయి



తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# ఢిల్లీలో బిజీగా రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, జూలై 7:** ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించినట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మంత్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్నట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే 2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఈ సమావేశంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

# ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

## పేర్లనుప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్, జూలై 7:** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీపీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్, పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.



# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

## క్రీడా వసతులకు నిధులు కేటాయించండి

## కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సీఎం వినతి

**న్యూఢిల్లీ, జూలై 7 :** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని దిల్లీలో పర్యటిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మన్‌సుఖ్ ఎల్. మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్‌లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

## అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

**హైదరాబాద్, జూలై 7:** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్



వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్‌ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
8 జూలై 2025
హైదరాబాద్


# అబద్ధాలతో సీఎం కాలక్షేపం


- గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సీఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూలై 7 :** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్ధిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు- ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ? కేసులు పెట్టు-డు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-డు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# నీ కొడుకు తలరాత ఇలానే రాస్తావా?

- సూసైడ్ నోట్ లో భగవంతుడిని ప్రశ్నించిన యువకుడు
- నా శరీరాన్ని కాశీలో దహనం చేయండి
- వేములవాడ పట్టణంలో ఓ యువకుడి బలవన్మరణం




**సిరిసిల్ల, జూలై 7: రాజన్న** సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ముదిరాజ్ వీధికి చెందిన దీటి రోహిత్(23) అనే యువకుడు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు ముందు రోహిత్ ఓ సూసైడ్ నోట్ రాసి ఉంచాడు. అందులో అతను వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొంటున్న బాధలు, విఫలమైన ఆశల గురించి విచారం వ్యక్తం చేశాడు. 'నీ కొడుకు అయితే వాని తలరాత ఇలానే రాస్తావా?' అంటూ భగవంతుడిని ప్రశ్నిస్తూ వ్రాసిన వాక్యం, నోటులోని కేంద్ర బిందువుగా నిలిచింది. ఈ మాటలు అతని జీవితంలోని నొప్పిని, అసహనాన్ని చాటిచెప్పుతున్నాయి. నా కలలు కూలిపోయాయి...అని.. ఆత్మహత్యా లేఖలో రోహిత్ పేర్కొన్నాడు.. జీవితం పట్ల గల ఆశలు తారుమారైనట్టు- తాను చెబుతున్నాడు. తాను పలు ప్రయత్నాలు చేసినా జీవితం విజయవంతంగా సాగలేదని, జీవించడానికంటే చనిపోవడమే తక్కువ నొప్పిగా అనిపిస్తోందని రాసుకున్నాడు. సూసైడ్ నోట్ చివర్లో తన తుది కోరికను కూడా వ్యక్తం చేశాడు. తన మృతదేహాన్ని వారణాసి (కాశీ) ఘాట్‌లలో దహనం చేయాలని కోరుకున్నాడు. ఈ వాక్యం అతని ఆధ్యాత్మికత, అంతిమ శరణాగతి పట్ల ఉన్న గౌరవాన్ని చూపిస్తుంది. ఇక.. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రాథమికంగా ఇది వ్యక్తిగత కారణాలతో తీసుకున్న నిర్ణయంగా భావిస్తున్నప్పటికీ, మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన వేములవాడలోని యువతలో తీవ్ర కలకలాన్ని రేపింది. ఒక విద్యావంతుడు యువకుడు ఈ స్థాయిలో మానసికంగా విసిగిపోవడం చర్చనీయాంశమైంది. మానసిక ఆరోగ్యంపై సమాజం ఇంకా స్పష్టమైన చైతన్యం కలిగి ఉండాలన్న అవసరం స్పష్టమవుతోంది.

# చిన్నమ్మనే చిదిమేసింది..

కోరుట్ల హత్యను ఛేదించిన పోలీసులు



**జగిత్యాల, జూలై 7 :** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమా÷-చినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.

# తెలంగాణ కేసీఆర్ జాగీరా

ఎందుకీ అహంకారం ● మీడియాపై దాడి చేస్తే సహించం

కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**జగిత్యాల, జూలై 7:** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటుంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని..అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేకపోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఎన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి

**నిజామాబాద్, జూలై 7:** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# యువతిని చంపి యువకుడి ఆత్మహత్యాయత్నం

ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య యువకుడు

**హైదరాబాద్, జూలై 7:** ప్రేమ వ్యవహారం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. తనను దూరంగా పెడుతోందన్న కోపంతో యువతిని ప్రేమికుడు కత్తితో దారుణంగా హత్యచేశాడు. అనంతరం తనూ కత్తితో కోసుకున్నాడు. ఈ ఘటనలో యువతి ప్రాణాలు కోల్పోగా.. యువకుడు మృత్యువుతో పోరాడుతున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు డివిజన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం పీఎస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీ నగర్‌లో యువతి రమ్య (23) కుటుంబసభ్యులు 8 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గత మూడేళ్లుగా ఆ యువతి, ప్రవీణ్ అనే యువకుడు ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో వారి వివాహానికి యువతి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలోనే గత కొంత కాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం యువతి తల్లిదండ్రులు పనికి వెళ్లిన సమయంలో ప్రవీణ్.. రమ్య ఇంటికి వచ్చాడు. పనులు ముగించుకొని యువతి తల్లిదండ్రులు ఇద్దరూ భోజనానికి ఇంటికి వచ్చే సరికి రమ్య, ప్రవీణ్ రక్తపు మడుగులో పడి ఉన్నారు. ప్రవీణ్ కొన ఊపిరితో ఉండడంతో బీరంగూడలోని ప్రైవేటు- ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీ-మ్ సాయంతో వివరాలు సేకరించారు. యువతిని హత్య చేసిన అనంతరం యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకేమైనా కారణం ఉందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# కౌన్ బనేగా? బీజేపీ దేశ్‌కి నేత!?

## కమల సింహాసనంపై ‘త్రిశక్తుల’ కన్ను?

- అనూహ్యం ‘బీజేపీ పొలిటికల్ స్కెచ్’
- తెరపైకి నిర్మల సీతారామన్, పురంధేశ్వరి, వనతి శ్రీనివాసన్ పేర్లు
- ‘సంఘ్’ సూచనల మేరకు ‘మహిళా నాయకత్వం’పై చర్చలు
- మొదలైన ‘చర్చానీయాంశం’
- ‘చీఫ్’గా జేపీ నడ్డా తర్వాత ఎవరు?




**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** “భారతీయ జనతాపార్టీ ఆలోచనలెప్పుడూ అనూహ్యంగా ఉంటాయి.! ఇటు పార్టీ క్యాడర్..అటు జనాలు ఊహించినదానికి భిన్నంగా వారి నిర్ణయాలు తీసుకుంటూ ఎప్పటికప్పుడూ ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు.! దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఇటీవల నియమితులైన ‘బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవులే’ నిదర్శనంగా పేర్కొనవచ్చు.! సరిగ్గా అలానే..ఏడాది కాలంగా ‘పెండింగ్’లో ఉండిపో యిన ‘బిజెపి జాతీయ అధ్యక్ష పదవి’ ఎవరిని వరిస్తుందన్నది సస్పెన్స్‌గానే మిగిలిపోయింది.అయితే ఈ చర్చల్లో భాగం గా ఈసారి ‘జాతీయ అధ్యక్ష పదవికి మహిళను నియమిస్తారటన్న చర్చ ‘నేషనల్ మీడియా’లో వెలువడుతున్న కథనాలు రెండు రోజుల నుంచి దేశవ్యాప్తంగా చర్చానీయాంశమవుతోంది.!

### కమల సింహాసనంపై ‘త్రిశక్తులు’.?

బీజేపీ రాజకీయ వ్యూహంపై కొత్త చర్చకు దారి తీసింది. ఈసారి మహిళకు అధ్యక్ష పదవి ఇస్తారటన్న చర్చలకు రెక్కలొచ్చాయి.జాతీయ అధ్యక్ష రేసులో ముగ్గురు మహిళలు ఉన్నట్టు ఆ కథనాల సారాంశం.బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కోసం పార్టీ నుంచి ముగ్గురు మహిళల పేర్లను అధిష్టానం పరిశీలిస్తున్నట్టు తెలిసింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీ పురం ధేశ్వరి, ప్రముఖ న్యాయవాది వనతి శ్రీనివాసన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇటీవల పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్లతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి గురించి చర్చించినట్టు తెలుస్తోంది. ప్రధాని మోదీ విదేశీ పర్యటన నుంచి వచ్చిన తర్వాత.. తుది నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉ ందంటున్నారు.

### ముగిసిన ‘జెపి.నడ్డా’ పదవీకాలం


ప్రస్తుతం బీజేపీ చీఫ్ గా కొనసాగుతున్న ‘జెపి.నడ్డా’ పదవీకాలం జనవరి-2023లోనే ముగిసింది.లోక్ సభ ఎన్నికల సమయంలో అధ్యక్షుడిని మార్చకుండా పార్టీ ఆయన పదవీకాలాన్ని జూన్-2024 వరకు పొడిగించింది.అయితే కొత్త జాతీయ అధ్యక్ష నియామకంపై పార్టీ అధిష్టానం విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు. ఇందులో మగమసరాజుల పేర్లనే కాదు.. ఈసారి మహిళ మణులకు ఇస్తే ఎలా ఉంటుందని వచ్చిన సూచనల మేరకు అనేకమంది ప్రముఖ మహిళా రాజకీయ నాయకులను ఈ అత్యున్నత పదవికి పరిశీలిస్తున్నారు. ఇందులో ప్రముఖంగా ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్.. ఎంపీ పురంధేశ్వరీ.. న్యాయవాది.. మహిళా మోర్చ జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ లాంటి మహిళా నాయకురాల్ల పేర్లు తెరపైకి వచ్చాయి.

### ప్రముఖంగా ‘నిర్మల సీతారామన్’ పేరు..

బీజేపీ అధ్యక్ష రేసులో ముందంజలో కేంద్ర ఆర్థిక మంత్రి ‘నిర్మలా సీతారామన్’ ఉన్నారని వినిపిస్తోంది.ఆమె విస్తృత అనుభవం.. నాయకత్వ సామర్థ్యంపై చర్చ జరిగినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. అధ్యక్ష బాధ్యతలను సీతారామనుకు ఇస్తే దక్షిణాదిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, పార్టీ విస్తరించడానికి సహాయపడుతుందనే అంచనాకు పార్టీ నాయకత్వం ఆలోచన చేసినట్టు సమాచారం. త్వరలో తమిళనాడులో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నిర్మల కీలక పాత్ర పోషించేందుకు అధ్యక్ష పదవి దోహదపడుతుందనేది ఓ ఆలోచనంటున్నారు. అంతేకాకుండా కేంద్ర ఆర్థిక మంత్రి, రక్షణమంత్రిగా కూడా విజయవంతంగా నిర్వర్తించారు. ఈమెకు ఆర్ఎస్ఎస్ మద్దతు సంపూర్ణంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆమె ‘జాతీయ అధ్యక్షురాలు’ అవ్వొచ్చని దక్షిణాది వర్గాలు సంపూర్ణంగా భావిస్తున్నట్టు తెలుస్తోంది.లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రతిపాదనతో పార్టీ సమన్వయాన్ని ఆమె నాయకత్వం ప్రతిబింబిస్తుందని అనుకుంటున్నారు.

### పురందేశ్వరీ పేరు తెరపైకి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షురాలు.. ప్రస్తుత రాజమండ్రి ఎంపీ ‘దగ్గుబాటి పురందేశ్వరీ’ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వివిధ దేశాలకు వెళ్లి పాకిస్థాన్ చేసిన పహల్గాం దాడి, తర్వాత భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ వివరాలు తెలిపిన ప్రతినిధి బృందాల్లో పురందేశ్వరీ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఎంపీగా ఉన్న పురందేశ్వరీ జాతీయ స్థాయి నేతలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నారు.మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కూతురు కావడం కూడా ఆమెకు కలిసొచ్చే అంశాలుగా భావిస్తున్నారు.ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా మారడంతో పురందేశ్వరీ ఎంపికను కూడా పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.అందులోనూ ఒకే వేదికపై ముఖ్యమంత్రిగా చంద్రబాబు.. యువరాజు పాత్రలో లోకేష్.. ఎన్డీఏ భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలుగా పురంధేశ్వరిలు ముగ్గురు కూర్చోవడం ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్న చంద్రబాబు సూచనలతో పురంధేశ్వరి స్థానంలోకి మాధవ్‌ను అధ్యక్షుడుగా చేశార టన్న చర్చలూ వినిపిస్తున్నాయి.ఆమెను రాష్ట్ర పదవి నుంచి తప్పించి ‘జాతీయ అధ్యక్షురాలు’గా నియమిస్తే తమపై ఉన్న అపవాదు కూడా పోతుందన్న ఆలోచనను ‘మోడీ’ చెవిలో వేసినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.



### రేసులోకి అసామాన్యురాలు పేరు.!

తమిళనాడుకు చెందిన ప్రముఖ న్యాయవాది.. మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది.ఈమె పేరును కూడా కేంద్ర బీజేపీ కార్యాలయంలో జెపి నడ్డా.. ప్రధాన కార్యదర్శి బిఎల్.సంతోష్ ల చర్చల్లో పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది.తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కమల్ హాసన్‌ను ఓడించిన ఘనురాలుగా పేరొందారు. జాతీయ స్థాయిలో పవర్ ఫుల్ రాజకీయ నాయకురాలిగా బీజేపీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. కొయంబత్తూర్ సౌత్ నియోజకవర్గం నుంచి ఆమె ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 1993లో బీజేపీలో చేరినప్పటి నుంచి వనతి రాష్ట్ర కార్యదర్శి, జనరల్ సెక్రటరీ, తమిళనాడు ఉపాధ్యక్ష పదవితో సహా అనేక కీలక పదవులు నిర్వహించారు. 2020లో బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. 2022లో ఆమె బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. ముఖ్యంగా ఆ పదవిలో పనిచేసిన మొదటి తమిళ మహిళగా గుర్తింపు పొందారు.దీంతో..ఈసారి అధ్యక్ష బాధ్యతలను ఆమెకు అప్పజెప్తె ఎలా ఉంటుంది అని చర్చిస్తున్నట్టు సమాచారం.

### ‘సంఘ్’ సూచనల మేరకు..

ఆర్ఎస్ఎస్ సూచనలతో మహిళ అధ్యక్షురాలి వైపు.. బీజేపీ అధిష్టానం విస్తృతంగా చర్చలు చేస్తున్నట్టు ‘నేషనల్ మీడియా’ కథనాలు వైరలవుతున్నాయి. మహిళా నాయకత్వం ప్రతిష్టాత్మక..వ్యూహాత్మక ప్రయోజనాలను గుర్తించి, పార్టీ అత్యున్నత పదవికి మహిళను నియమించాలనే ఆలోచనను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆమోదించిందని వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవలి ఎన్నికల్లో మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో బీజేపీ విజయాల్లో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించారు. దీంతో బీజేపీ మహిళ అధ్యక్షురాలి వైపు మొగ్గు చూపే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ బీజేపీ ‘మహిళను.. జాతీయ అధ్యక్షురాలి’గా నియమిస్తే మొదటి సారి మహిళకు ఛాన్స్ ఇచ్చినట్లవుతుంది. అయితే ఓ సినిమా రచయిత ఓ సినిమాలో అంటారు..”మనకు పాలిచ్చే తల్లులు.. మనల్ని పాలించ లేరా.? అని.. ఓసారి ఇచ్చి చూద్దామని బీజేపీ అధిష్టానం సుధీర్ఘ చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది.. ఇదివరకు ఓసారి ‘ఆపరేషన్ సింధూర్’ను విజయవంతంగా ముగించి ప్రపంచ వ్యాప్తంగా ‘నారీ శక్తి’ ఏంటో చాటి చెప్పారని ప్రభుత్వ పెద్దలు రుజువు చేసి చూపించారు కూడా.. సరిగ్గా అదే స్ఫూర్తితో ‘త్రిశక్తు’ల్లో మరి ఏ ‘నారీశక్తి’కి ‘కమల సింహాసనం’ దక్కుతుందో వెయిట్ అండ్ సీ.!!



# మొక్కల పెంపకం మన బాధ్యత కాదా?

సంపాదకీయం

మొక్కలు నాటడం, సంరక్షించడం నిత్యకృత్యంగా కావాల్సిన కార్యక్రమాన్ని ప్రజలు మరిచిపోయారు. గతంలో చెరువుల,పొలంగట్లు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటడం విధిగా భావించేవారు. రైతులు నిత్యం ఏదో ఒక మొక్కను నాటుతూపచ్చదనానికి పాటుపడేవారు. కానీ కాలం మారింది. ప్రజల జీవన విధానం మారింది. దీంతో పర్యావరణ రక్షణకు అవసరమైన మొక్కలను పెంచడం మానేశారు. దీనికితోడు వెనకటికి పెంచిన మొక్కలను తెగనమ్ముతున్నారు. దీంతో గ్రామాలన్నీ ఎడారులుగా మారుతు న్నాయి. మొక్కలు పెంచడం కూడా ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్లుగా తయారయ్యింది.ఇందులో తమ ప్రమేయం లేదన్నట్లుగా ప్రజలు మిన్నకుండిపోతున్నారు. వాతవరణ ప్రతికూలతలు అనుభవంలోకి వస్తున్నా..మొక్కలను పెంచడం, చెరువులను సంరక్షించడం వంటి పనులు మానేశారు. సముద్రతీరంలో ఉండే మడ అడవులను కూడా ధ్వంసం చేసిన చరిత్రకొందరిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మొక్కల పెంపకంపై పెద్దగా శ్రద్ద చూపడం లేదు. అడవుల నరికివేత కారణంగా గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. దీంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కలు పెంచితే కొతులు వస్తాయని కొత్త సిద్దాంతం ఇప్పుడు వల్లె వేస్తున్నారు. దీంతో పొలంగట్ల వద్ద కూడా ఉన్నచెట్లు మాయం అవుతున్నాయి. అడవులతో పాటు, కొండలు,గుట్టలను కూడా నేలమట్టం చేసేస్తున్నారు. దీంతో పర్యావరణ విధ్వంసం జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఈ కక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం సోమవారం నుంచి మొదలు అయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో అధికారికంగా ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ హరితహారం విరివిగా చేపట్టారు. ఎవు కార్యక్రమం చేపట్టినా మార్పు రావడం లేదు. ఎందుకంటే ఉద్యమంగా మొక్కల పెంపకం సాగితే తప్ప మార్పు కనిపించదు. ఇకపోతే వన మహోత్సవానికి అటవీశాఖ అధికారులు నెల రోజుల నుంచి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఇతర శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయ వంతంగా పూర్తిచేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో మాదిరిగా కాకుండా నాటిన ప్రతి మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముందస్తు ప్రణాళికలు తయారు చేశారు. ముఖ్యంగా నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భావిస్తున్నారు. గతంలో నాటిన మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటేవారు. ఒకప్పుడు ఎక్కడ చూసినా వేప, తుమ్మ, మామిడి, మర్రి,రావి ఈత వంటి చెట్లు ఎక్కడపడితే అక్కడ దర్శనం ఇచ్చేవి. కానీ కాలక్రమంలో ఉన్నవి నరికివేయగా, కొత్తగా మొక్కలునాటే పద్దతని ప్రజలు మరచిపోయారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో అను వృక్ష జాతులకు చోటు లేకుండా చేశాయి. కలుపు మొక్కలు, విదేశీ జాతులను తొలగించి, కొత్తగా మళ్లీ మన నేలలలకు అనువైన మనజాతి మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాంప్రదాయ స్థానిక మొక్కలను పునరుద్ధరించడానికి, బదులు ఏటా నిర్లక్ష్యం చేస్తున్నారు. కలప, అటవీ పండ్లు, అటవీ పూల జాతులు, వివిధ రకాల వెదురు జాతులను నాటాలని ప్రణాళిక రూపొందించినా అమలు కావడం లేదు. ఇకపోతే తెలంగాణలో రైతులకు వ్యక్తిగత ఆదాయానిచ్చే పండ్ల మొక్కలు పెద్ద ఎత్తున నాటేందుకు పంపిణీ చేస్తున్నారు. ఇంటి ఆవరణంలో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ప్రధానంగా పండ్ల మొక్కలను ఎక్కువగా పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వ స్థలాల్లో పూల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకో నున్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటే లక్ష్యం పూర్తి చేస్తేనే, వర్షాకాలం పూర్తయ్యేనాటికి నాటిన మొక్కలు దాదాపు 90 శాతంకు పైగా బతుకుతాయని అటవీ అధికారులు అంచన వేస్తున్నారు. ఈ సారి వంద శాతం మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. నాటే మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి నాటకుండా అదే గ్రామంలో వన నర్సరీల ద్వారా పెంచిన మొక్కలు నాటే అలవాటును ప్రజల్లో ప్రోత్సహించడం అవసరం. మొక్కలు నాటే కార్యక్రమం, వాటిని పెంచేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్చంద సంస్థలు, ప్రకృతి ప్రేమికులను భాగస్వాములుగా కాలవాల్సి ఉంది. ప్రతి ఒక్కరు మొక్కలు నాటే విధంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలి. ఇంటి పేరట్లో గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్లనేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు- పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేసి ప్రజలు పెంచేలా చేయాలి. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు-, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు- పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో విరివిగా నాటాలి. ముఖ్యంగా విద్యార్థులను మొక్కలు నాటేలా కార్యక్రమం చేపట్టాలి. ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ఏటా చర్యలు చేపట్టాలి. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయవచ్చు. ఇకపోతే తెలంగాణలో వనమహోత్సవంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఇతర శాఖల కంటే ఎక్కువ మొక్కలు నాటనుంది. ఈ శాఖ పరిధిలో 7 కోట్ల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు 2.30 కోట్ల మొక్కలు నాటేందుకు కావాల్సిన గుంతలను సిద్ధం చేసి ఉంచారు. ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున మొక్కలు పంపిణీ చేయనున్నారు. ఆగస్టు చివరి నాటికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సారి తాటి, ఈత మొక్కలు నాటేందుకు పెద్దపీట వేశారు. అత్యధికంగా ఈ సంవత్సరం 25 లక్షల మొక్కలు తాటి, ఈత మొక్కలు నాటనున్నారు. అంతే కాకుండా రైతులకు వ్యక్తిగతంగా ఆదాయాన్ని సమకూర్చే పండ్లతోటల మొక్కలు నాటేందుకు తొలి ప్రాధన్యత కల్పించారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో మొక్కలు పెంచనున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు గ్రామాల వారీగా కార్యక్రమలు చేపడితే మంచి ఫలితం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇందుకు కార్యచారణ తో ముందుకు సాగాలి.

# హిమాచల్‌లో తగ్గని వరద ఉద్ధృతి

## వరదనీటిలో మునిగిన సహకార బ్యాంక్

**సిమ్లా,జూలై7:** హిమాచల్ ప్రదేశ్‌ను వరదలు ముంచెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర సహకార బ్యాంకు నీట మునిగింది. దీంతో లక్షల్లో నగదు, లాకర్లలో దాచిన నగలు, విలువైన పత్రాలు పాడైనట్లు భావిస్తున్నారు. దీంతో కోట్లలో నష్టం జరిగినట్లు- అంచనా వేస్తున్నారు. మండి జిల్లాలోని తునాగ్‌లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు చాలా ప్రసిద్ధి. సమీపంలోని పట్టణాలకు చెందిన వందలాది మంది వ్యాపారులు, వేలాది మంది ఖాతాదారులు తమ డబ్బును ఈ బ్యాంకులో డిపాజిట్ చేస్తుంటారు. నగదుతోపాటు- నగలు, విలువైన పత్రాలను బ్యాంకు లాకర్లలో దాచుకున్నారు. కాగా, జూన్ 20 నుంచి జూలై 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రాన్ని 23 ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. వర్షాలు, వరదలకు మండి జిల్లా అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో తునాగ్ మార్కెట్ ప్రాంతంలోని రెండతస్తుల బిల్డింగ్‌లో ఉన్న రాష్ట్ర సహకార బ్యాంకు వరద నీటిలో పూర్తిగా మునిగిపోయింది. నీటి ప్రవాహం ఉధృతికి ఒక షట్టర్ పైకి లేచింది. మరో రెండు షట్టర్లు వంకరపోయాయి. మరోవైపు వరద నీటి వల్ల ఆ బ్యాంకులోని లక్షలాది నగదుతోపాటు లాకర్లలో ఉన్న నగలు, డబ్బు, ఇతర పత్రాలు పాడై ఉంటాయని బ్యాంకు అధికారులు భావిస్తున్నారు. కోట్లలో నష్టాన్ని అంచనా వేస్తున్నారు. దీంతో వ్యాపారులు, కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. వరదల వల్ల ఆ బ్యాంకు నుంచి కొట్టుకుపోయిన విలువైన వస్తువులు చోరీ కాకుండా ఉండేందుకు స్థానికులు కాపలా ఉన్నారు.

# ముంబై దాడుల్లో నా పాత్ర ఉంది

## పాక్ సైన్యానికి నేనో నమ్మిన బంటుని

## విచారణలో వెల్లడించిన తహవ్వుర్ రాణా?

**న్యూఢిల్లీ, జూలై 7:** ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు తహవ్వుర్ హుస్సేన్ రాణా నేరాంగీకరణ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఎన్ఐఏ కస్టడీలో ఉన్నారు. ఈ సందర్భంగా తహవ్వుర్‌ను ఎన్ఐఏ అధికారులు విచారిస్తున్నారు. విచారణ సందర్భంగా అతడు ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్రను అంగీకరించినట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా ఇండియా టుడే వెల్లడించింది. ఢిల్లీలోని తీహార్ జైలులో ఎన్ఐఏ కస్టడీలో ఉన్న తహవ్వుర్ విచారణలో.. తాను పాకిస్థాన్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను అని చెప్పినట్లు- సదరు నివేదిక వెల్లడించింది. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నట్లు- కూడా అంగీకరించినట్లు- సదరు వర్గాలు తెలిపాయి. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా గూఢచారి నెట్‌వర్క్‌గా పనిచేస్తుందని కూడా రాణా ఎన్ఐఏకి చెప్పినట్లు సమాచారం. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడి కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది.



ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు. కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేధం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు- సాగిన నరమేధంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.




ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
8 జూలై 2025
హైదరాబాద్





# ‘పిన్ని’ కాదు ‘పిశాచి’!

"చిన్నారి పాప ‘హితీక్ష’..హంతకురాలు ‘పిన్ని..’ ఈ రెండు పేర్లు మూడు రోజుల నుంచి పేపర్లు.. టీవీలు.. డిజిటల్ మీడియా.. సోషల్ మీడియాల్లో మార్మోగుతున్నాయి.."! ఇందులో చిన్నారి హితీక్ష.. పాపం.! అని జాలిపడుతూ.. కన్నీరు పెడితే.. ’పిన్ని’ని నరకండి.. కాల్చండి.. అలాంటి వాళ్లను వదలకుండా.. కఠినంగా శిక్షించండి అంటూ.." కోపంతో ఊగిపోతున్నారు.! ‘చిన్నారి హితీక్ష’ హత్యోదంతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించగా, కేసు పూర్తిగా ‘మిస్టరీ’ వీడినట్టే అనిపించినా.. రోజుకో ‘మలుపు’ తిరుగుతూ ‘కొత్త కొత్త కోణాలు..’ కనిపిస్తుండటంతో మరింత జఠిలంగా మారుతున్నట్టనిపిస్తోంది.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

## రోజుకో ‘మలుపు’ తిరుగుతున్న ‘హితీక్ష’ మర్డర్ కేసు

- తొలుత ‘పెద్దపులి’ భయంతో ‘ప్రమాద’మన్నారు
- మర్నాడు ‘పిన్ని’నే హతమార్చిందని ‘తేల్చారు’
- ఇప్పుడు తెరపైకి ‘వివాహేత సంబంధం..’ తెచ్చారు.?
- ‘తన-రహస్యం’ చూసిన ‘తోడికోడలు’ తన భర్తకు చెబుతుందేమోని..
- మరి.. ‘క్షణికావేశమే-కడతేర్చేలా..’ చేసిందా.!?
- లోతుగా ‘దర్యాప్తు’ చేస్తున్న కోరుట్ల పోలీస్





### డామిట్.! మర్డర్ ‘కథ’మరో మలుపు తిరిగింది.!

తొలుత ‘పెద్దపులి’ భయంతో పరుగెత్తి బాత్‌రూంలో దాక్కునే సమయంలో ‘నల్లా’ గొంతులో గుచ్చుకుని చనిపోయిందని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే రాత్రి పోలీసులు రంగప్రవేశం చేసి.. ‘సింగిల్ నైట్’ నిజానిజాలు కనుక్కొని ‘సొంత పిన్ని’నే పాపను ‘గొంతుకోసి’ చంపిన హంతకురాలని ‘తేల్చారు.! అయితే.. ఆ పాపను హతమార్చడానికి ‘ఇంట్లో విబేధాలు’ కారణంగా చూపడం.. రూ.35 లక్షలు ‘బిట్ కాయిన్’ బిజినెస్ లో పోగొట్టి నా అనుకునే వారందరిలో చులకనైనందున ‘తోడికోడలు’పై కోపం పెంచుకుని ఆమె ‘కూతురి’ని చంపేసే వరకు వెళ్లిందని దాదాపు నిర్ధారణకు వచ్చారు. అయితే.. ‘అనూహ్యంగా..’ అసలు కారణం ఇదీ అంటూ హతురాలు ‘హితీక్ష’ తల్లి నవీన తరపు బంధువుల్లో ‘కొందరు’ మహిళల ఏడ్పుల్లో బయటపడింది.! హితీక్ష ‘పిన్ని-మమత-అక్రమసంబంధం’ వల్లే ఇంట్లో విబేధాలు వచ్చాయని.. ఆమె ‘రహస్యం’నవీన కు తెలిసిపోయి.. ఒకటి రెండు సార్లు ‘రెడ్ హ్యాండెడ్’గా పట్టుబడి పోవడంతో..తన బండారం భర్తకు ఈ తోడికోడలు ఎక్కడ చెబుతుందోన్న భయం ‘పగ’గా మార్చుకుందని వారి దుఃఖంలో వెలువడ్డాయి.వచ్చే 10 రోజుల్లో తన అత్త.. తోడికోడలు పిల్లలతో కలిసి ‘సౌదీ’ వెళ్లే అవకాశం ఉందని.. వారు వెళితే..తన బతుకు ఇంకా కుక్కలు చింపిన విస్తరిలా మారుతుందేమోన్న అనుమానం ‘మమత’ను ద్వేషం పెంచుకునేలా చేసిందని స్పష్టమైంది.దీంతో అవకాశం కోసం వేచి ఉన్న ‘పిన్ని-మమత’ .. ‘పెద్దపులి’ రూపంలో రావడంతో తన ద్వేషాన్ని.. ‘క్షణికావేశానికి లోనై..’ అప్పటికప్పుడు.. చిన్నారి పాప ‘హితీక్ష’ను ఇంట్లోంచి కత్తి తెచ్చి పొడిచి చంపి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్టు సమాచారం.!

### ఒక్కింటి బిడ్డలే-ఒక్క తల్లి కొడుకులకు ముడిపడ్డారు

తోడికోడళ్ళు పాప తల్లి నవీన.. పిన్ని ‘మమత’లు ఒక్కింట్లో పెరిగిన ఆడపిల్లలని తెలిసింది.ఈ మమత అలియాస్ మౌనిక తల్లిలేని బిడ్డ.తల్లి చిన్నప్పుడే రుద్రంగి గ్రామంలో కిరోసిన్ పోసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. దీంతో తల్లిలేని మమతకు తండ్రి పోషణ ఖర్చులు భరించినప్పటికీ ఆలనా-పాలనా అంతా ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి లో ఉండే తన అమ్మమ్మదే. అక్కడే తన తోడికోడలు నవీనతో కలిసి తన విద్యాభ్యాసాన్ని కొనసాగించింది.నవీన తండ్రి శంకర్ కి ముగ్గురు ఆడ సంతానమే.నవీన తండ్రి శంకర్ కు మమత తన మేనమరదలు. నవీన-మమతలు పుట్టింట్లో తల్లి బిడ్డల వరస..అత్తింట్లో తోడికోడళు ృ.శంకర్ తన ముగ్గురు కూతుళ్లతో పాటు ఈ మమత కూడా వారితోనే కలిసి పెరిగింది.వారి మధ్యనున్న బంధానికి ముచ్చటపడ్డ శంకర్ ‘నవీన-మమత’లను ఒక్కింటికే ఇద్దామనుకున్నారు. అనుకున్నట్టే ‘హితీక్ష’ తండ్రి ‘రాము’ బాబాయ్ ‘లక్ష్మణ్’లు ‘కవల పిల్లలు’ కావడం చేత ..ఒక్క తల్లి కడుపున పుట్టిన వారు కావడం..మంచి పొజిషన్లో ఉండి కష్టమనేది లేకుండా బతుకుతారని భావించి ‘ఒకే రోజు..ఒకే పెళ్లిమండపం’లో పెళ్లి చేసిచ్చారు.రాము-నవీనలకు ‘వేదాన్ష్-హితీక్ష’లు జన్మించారు.ఇక లక్ష్మణ్-మమతలకు ఇద్దరూ ఆడపిల్లలే జన్మించారు.కాగా..సూపర్ మార్కెట్ ఆశించినంతగా వ్యాపారం నడవకపోవడంతో ‘రాము-లక్ష్మణ్’లు తండ్రి మదన్ సహాయంతో ‘సౌదీ’ బాటపట్టారు. తండ్రి-ఇద్దరు కొడుకులు కష్టపడి మంచి ఆదాయాన్నే కూడబెట్టుకుంటున్నారు.

### ఇక్కడే ‘ట్విస్ట్’ మొగ్గతొడిగింది.!

‘పిన్ని-మమత’ మంచి ఉన్నత ‘విద్యావంతురాల’ని తెలిసింది. ఒక ప్రైవేటు పాఠశాలలో ‘టీచర్’గా పనిచేస్తున్నట్టు సమాచారం. ఇంట్లో మామ.. బావ.. భర్త అందరూ కలిసి ఉపాధి నిమిత్తం ‘సౌదీ’లో ఉండడంతో తాను ఊరికే ఉండలేక ‘ఎంబీఏ’ చేయాలని సంకల్పించుకున్నట్టు తెలిసింది. అనుకున్నదే తడవుగా ‘ఎంబీఏ’లో చేరింది. ఇక్కడే ‘ఆమె’ క్యారెక్టర్ కు మకిలి అంటుకుందని బంధువుల మాటల్లో తెలిసింది. తన ఎంబీఏ తరగతి ‘మిత్రుడి’తో సాన్నిహిత్యం ఏర్పడిందని వారి ఆరోపణ. అది కాస్త ‘రిలేషన్షిప్’కు దారి తీసిందని అనుకుంటున్నారు. ఆ ‘రిలేషన్షిప్’ మెల్లిమెల్లిగా ఇంటి వరకు వచ్చిందని.. బంధువుల శోకంలో బయటకొచ్చింది. తనకు ‘షెల్టర్’గా.. ఇప్పుడు ‘పాప హితిక్ష’ హత్యా స్థలమైన ఇంటిని ఎంచుకున్నట్టు వినికిడి.? అదివరకే ఆ ఇంట్లో నివసించే ‘కొడిపెల్లి విజయ్’ అనే ‘సైకో మనస్తత్వం’ గల వ్యక్తితో వాడకట్టు పరిచయం ఉండడం..ఆయన భార్య.. కూతురు.. పేరెంట్స్ తో తరచూ గొడవలు జరుగుతుండడం..అందరూ అతని టార్చర్ ను భరించలేక వదిలేసిపోవడం ‘పిన్ని-మమత’కు కలిసొచ్చిందంటున్నారు. దీన్ని తనకు అవకాశంగా మలుచుకుని వీలైనప్పుడల్లా ‘షెల్టర్’లో తన ‘రిలేషన్షిప్’ను ఆటంకం లేకుండా కొనసాగించినట్టు వారి శోకాల్లో బయటపడింది. ‘ఈ-రహస్యం’ కాస్త తన అత్తింటి తోడికోడలు నవీనకు తెలిసిపోవడం.. ఒకట్రెండు సార్లు ‘రెడ్ హ్యాండెడ్’గా పట్టుబడినట్టూ వారి ఏడుపుల్లో వ్యక్తమైందని సమాచారం.ఇక తన ‘రహస్య బంధం’ గురించి తోడికోడలుకు తెలిసిపోవడంతో ఇద్దరి మధ్య విబేధాలు మొదలయ్యాయి. అంతకు ముందే ‘బిట్ కాయిన్’ బిజినెస్ లో పెట్టుబడులు పెట్టిన మమత నిండా మునగడంతో ‘అసలు బంధాన్ని’కప్పెట్టి .. ఆమెను ఇంటా-బయట చులకనగా చూడటం మొదలెట్టినట్టు విశ్వసనీయ సమాచారం.అత్త-నవీనలు ఒక్కటి కావడం.. తనను క్రమంగా ‘అవాయిడ్’ చేయడాన్ని మమత జీర్ణించుకోలేకపోయిందని సమాచారం.? ఈ విషయం తన భర్త.. బావ.. మామలకు ఎక్కడ చెబుతుందో.. తను ఇంకెంత ఇన్సల్ట్ కావాల్సి ఉంటుందోనని భావించి బాధ.. కోపం.. ఈర్ష్య.. ద్వేషం.. పగగా మారి.. ‘ఫ్రస్ట్రేషన్’లో పాప హిక్షితను హతమార్చి ఆమె తోడికోడలు నోటిని శాశ్వతంగా మూసేసేలా ‘స్కెచ్’ గీసుకున్నట్టు స్పష్టమవుతోంది. ‘ఒకే దెబ్బకు రెండు పిట్టలు.. ‘అన్నట్టు.. ‘షెల్టర్’ ఇచ్చిన పరిచయస్తుడు కూడా ‘ఛాన్స్’ అడగడంతో .. దిక్కుతోచని మమత .. ఇదే అదనుగా ఇది వరకే ‘సైకో’ ముద్రపడి ఉండడంతో అతనింటి బాత్‌రూంలోనే పాపను ‘గొంతుకోసి’ చంపేసి.. ఆ హత్యను అతని మీదకు ‘నెట్టేసే’ విఫలయత్నం చేసింది. కానీ.. ఆ ‘సైకో’ మిత్రుడు ఆ హత్యా సమయంలో ఇంట్లో కానీ.. ఊళ్లో లేకపోవడం.. పోలీసుల దర్యాప్తులో నర్సంపేటలో ఉన్నానని ‘వీడియో’ కాల్ చెప్పడంతో మమత అనాలోచిత చర్య బెడిసికొట్టి కటకటాలపాలయ్యేలా చేసినట్టయ్యింది.!

### హత్యా స్థలంలోనే ఎస్పీ సహా పోలీస్ టీం.!

సభ్యసమాజం’లో.. నానాటికీ మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి.! తనకు లేని సంతోషం.. ఇతరులకెందుకు..? తనకంటే ఎక్కువ సత్తైనాసైనా కావాలి.. లేదా.. జీవితాంతం కుమిలి కుమిలి ఏడ్చుకుంటూనైనా ఉండాలని భావించిందా ఇల్లాలు.! తన బాధను- కోపంగా..కోపాన్ని-ఈర్ష్యగా.. ఈర్ష్యను-ద్వేషంగా మార్చుకుని ‘అభం-శుభం’ తెలీని ‘చిన్నారి’ ప్రాణాలను చిదిమేసి అనూహ్యంగా ‘పోలీసులకు చిక్కింది’.! రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఐదేళ్ల చిన్నారి ‘మర్డర్ కేసు మిస్టరీ’ని కోరుట్ల పోలీసులు ‘ఒక్క రాత్రి’లో చేధించి ‘శభాష్.. కోరుట్ల పోలీస్.! అనిపించుకున్నారు.! సమాజంలో కలకలం సృష్టించిన ‘చిన్నారి మృతి’ కేసును జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ‘ఛాలెంజింగ్’ తీసుకున్నారు.సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మెట్ పల్లి డిఎస్పీ రాములు.. కోరుట్ల-మెట్ పల్లి సిఐలు సురేష్ బాబు..అనిల్ కుమార్.. కోరుట్ల.. మెట్ పల్లి.. మేడిపల్లి..కథలాపూర్ ఎస్ఐలు చిరంజీవి.. కిరణ్ కుమార్.. శ్యామ్ రాజ్..నవీన్ కుమార్ లతో తమదైన శైలిలో దర్యాప్తు మొదలెట్టారు.రాత్రికి రాత్రే ‘పోలీస్ డాగ్ స్క్వాడ్’ను తెప్పించి విచారణకు శ్రీకారం చుట్టారు.రాత్రంతా సంఘటన స్థలంలోనే ఉండి 40 మందిని విచారించారు.అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించారు.అందులో ఓ మహిళ అనుమానాస్పదంగా కనిపించడంతో ‘పోలీస్ ట్రీట్మెంట్’కు పనిచెప్పారు.సదరు మహిళను అదుపులోకి తీసుకుని ‘పోలీస్ మార్క్’ విచారణలో అసలు విషయాలు బయటకు వస్తుండడంతో విస్తుపోవడం పోలీసులవంతైంది.!

### ‘హంతకురాలు ఒక్కరే నా..?

అయితే.. పోలీసులు మర్డర్ కేసు దాదాపు చేధించినా.? పాపను హతమార్చింది ‘ఆమె పిన్ని-మమత’ ఒక్కరే నా.? లేక ఆమెతో కలిసి ఇంకెవరైనా ఈ ‘హత్యోదంతం’లో పాల్గొన్నారా.?అని మరింత లోతుగా విచారిస్తున్నట్టు తెలుస్తోంది. పాపను ‘బాత్రూం’లోనే చంపేసిందా.? లేక ఇంకెక్కడైనా చంపిందా.!? హత్యకు ఎలాంటి ఆయుధం వాడింది.? దాన్నెక్కడ దాచి పెట్టింది.? రక్తంతో తడిచిన తన బట్టలను ఏం చేసింది.? వంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే ‘మిస్టరీ’ని ఛేదించిన పోలీసులు చెప్పేదాకా వెయిట్ చేయకతప్పదు.!

### కంటతడి పెట్టించిన.. అంతిమయాత్ర.!

సొంత పిన్ని చేతిలో దారుణహత్యకు గురైన చిన్నారి హితీక్ష అంతిమయాత్ర చూపరులందరినీ కంటతడి పెట్టించింది. ఆదివారం సాయంత్రంలోగా ‘పోస్టుమార్టం’ నిర్వహించి ‘పాప-మృతదేహాన్ని’ కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. ఈలోపు ‘సౌదీ’ నుంచి హితీక్ష తాత మదన్.. తండ్రి రాము’లు వేర్వేరు సమయాల్లో ఇంటికి చేరుకున్నారు. వారు ఇంటికి రాగానే గంభీరమైన వాతావరణం ఒక్కసారిగా ఏడుపులతో హోరెత్తిపోయింది. ప్రతీ ఒక్కరిలో దుఃఖం కట్టలు తెంచుకుంది. తాత.. తండ్రి.. తల్లి పాప శవపేటిక పై పడి రోదించినతీరు గుండెల్ని పిండేసింది. ఘల్లుఘల్లున పరుగెత్తుతూ వచ్చి ఒళ్లోవాలిపోవాల్సిన చిన్నారి.. విగతజీవిగా శవపేటికలో పడుకుండిపోయిన దృశ్యాన్ని చూసిన ఆ కుటుంబసభ్యుల దుఃఖాన్ని ఆపేతరం ఎవరివల్లాకాలేదు. అనంతరం ఇంటి నుంచి శ్మశానం వరకు ‘వైకుంఠరథం’లో శవపేటికనుంచి ఊరేగించిన అంతిమయాత్రకు బంధుమిత్రులు.. జనాలు పెద్దయెత్తున హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు. హితీక్ష హత్యోదంతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమే సృష్టించింది.! "స్వార్థం అనేది అన్నీ బంధాలని.. రక్త సంబంధాలని ఎప్పుడో ఆక్రమించేసింది.! అవసరమైనప్పుడు రంగులు బయటపడతున్నాయంతే.."!!



ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..



# 'హితీక్ష' మర్డర్ మిస్టరీ వీడిందా!?

## 'పాప హంతకురాలు' అరెస్ట్, రిమాండ్‌లో నిజమెంత?



- పోలీసులు అధికారికంగా ఎందుకు నిర్ధారించలేదు.?
- ప్రెస్ మీటూ లేదు.. ప్రెస్ నోటూ లేదు.!
- 'మీడియా'లో ప్రసారమవుతున్న దాంట్లో వాస్తవమెంత.?
- 'మీడియా' అత్యుత్సహం వల్లే 'రహస్య తరలింపు'కు కారణమా.?
- మర్డరే మిస్టరీ కాదు రిమాండ్ కూడా 'మిస్టరీ'యేనా.?

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య) :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'చిన్నారి హితీక్ష' మర్డరే మిస్టరీ కాదు.. ఇప్పుడు ఆ పాప హంతకురాలి 'అరెస్ట్-రిమాండ్'కు తరలింపు 'సమాచారం' కూడా 'మిస్టరీ'గా మారింది. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఆదర్శ నగర్ కాలనీకి చెందిన ఆకుల.హితిక్ష(5) రెండు గంటల పాటు 'కనిపించకుండా-పోయింది'..ఆ తర్వాత ఇల్లిళ్లు వెదికిన క్రమంలో ఐదేళ్ల చిన్నారి పక్కింటి బాత్రూం లో శవమై రక్తపు మడుగులో కనిపించింది.దీంతో పాప బాత్రూమ్‌లో 'నల్లా' గొంతులో దిగబడి చనిపోయింది.. 'పెద్దపులి' భయం వల్ల బాత్రూం లో దాక్కున్న క్రమంలో చనిపోయి ఉంటుందని 'సోషల్ మీడియా'లో దావానలంలా వ్యాపించి సంచలనం సృష్టించింది.

### మీడియా అత్యుత్సాహం.?

'ఐదేళ్ల చిన్నారి హితీక్ష' దారుణహత్య వార్తల సమాచారం అందుకున్న 'మీడియా' పదుల సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని తమదైన శైలిలో 'రిపోర్టింగ్' చేయడంతో.. రాత్రి నుంచి నిద్రాహారాలు మాని 'దర్యాప్తు' చేస్తున్న పోలీసులకు తీవ్ర ఆటంకం కలిగిన విషయం నూటికి నూరు శాతం నిజం.! మునుపెన్నడూ లేని విధంగా పోలీసులు 'బాధాతప్తహృదయం'తో చిన్నారి హత్యదంతాన్ని నిజాయితీగా.. సీరియస్ గా విచారణ చేపట్టారు.జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్.. మెట్ పల్లి డిఎస్పీ రాములు.. కోరుట్ల.. మెట్ పల్లి సిఐలు సురేష్ బాబు.. అనిల్ కుమార్.. కోరుట్ల.. మెట్ పల్లి.. మేడిపల్లి..కథలాపూర్ ఎస్ఐలు చిరంజీవి.. కిరణ్ కుమార్.. శ్యామ్ రాజ్.. నవీన్ కుమార్ లు ఛాలెంజింగ్ గా తీసుకుని బృందాలుగా విడిపోయి తెల్లారే సరికి 'హత్య' చేసిందెవరో అనధికారికంగా తేల్చేశారు. పూర్తి విచారణ జరిపి.. అధికారికంగా 'సోమవారం' వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.అది కూడా 'ఆఫ్ ది రికార్డ్'లో.! ఇవేవీ పట్టించుకోని 'మీడియా'..తమదైన 'అత్యుత్సాహం'తో..మిడిమిడి సమాచారం.. అసంపూర్తి వ్యాఖ్యలతో.. అర్థంకాని కథనాలను 'నిరంతర వార్తా ప్రవంతి'ని రాత్రి దాకా అందిస్తూనే ఉండడంతో అటు 'పాప బంధువులు-ఇటు పోలీసులు' ఇబ్బంది పడ్డారనే చెప్పాలి.! ఒక దశలో ఎవరినీ ఏమీ అనలేక 'విసుక్కున్నారు' కూడా..'అసలు' విషయాన్ని వదిలి 'కొసరు' సమాచారాన్ని 'అనధికారికంగా' ఎందుకు సాగదీస్తూనే ఉన్నారంటూ..!

### ప్రెస్ మీటూ లేదు.. ప్రెస్ నోటూ లేదు..!?

సోమవారం సాయంత్రం 4-5 గంటలకు కోరుట్ల పోలీసు స్టేషన్ లో 'ప్రెస్ మీట్' ఉంటుందని పోలీసులను అడిగిన మీడియా వాళ్లకు అందిన అనధికార సమాచారం. దీంతో 'వీడిన పాప హత్యా మిస్టరీ' అని వార్తలు రాసుకుందాం.. విజువలైజ్ చేసుకుందామని.. ఎదురు చూసిన 'విలేకరులకు' నిరాశే ఎదురైంది. పాప ఇంటి వద్ద.. హాస్పిటల్ వద్ద.. పోలీసు స్టేషన్ చుట్టూ 'విలేకరుల' గుంపు రాత్రి దాకా తిరుగుతూ.. నిరీక్షిస్తూనే ఉండిపోయింది. ఇదిలా ఉండగానే.. ఆన్‌లైన్‌డిజిటల్ మీడియాలో.. యూట్యూబ్ ఛానెల్లలో 'హంతకురాలు అరెస్టు - రిమాండ్ కు తరలింపు' అని 'బ్రేకింగ్ న్యూస్' రావడంతో అవాక్కవడం గంటలకొద్దీ పడిగాపులు కాసిన 'విలేకరుల వంతైంది'.!

### రహస్య తరలింపులో నిజమెంత.?

'పాప-హంతకురాలు' పిన్నియేనా? ఇంకెవరైనా ఉన్నారా? ఆమె ఒక్కతే హత్య చేసిందా? ఆమెకు ఇంకెవరైనా సహకరించారా? ఎలాంటి ఆయుధం వాడింది? ఆ ఆయుధం ఎక్కడ దాచింది? రక్తం చిందిన బట్టలు దొరికాయా? పాపను చంపాల్సిన అవసరమేంటీ? ఈ 'కిరాతకానికి' ఒడిగట్టిన కారకులను ఎందుకు రహస్యంగా ఉంచాల్సిన అవసరం వచ్చింది? తెలుసుకోవాలనుకున్న 'విలేకరులకు' చెప్పకుండా ఎందుకు దాస్తున్నారు.? 'మీడియా' వల్ల 'లోతైన దర్యాప్తు'నకు ఆటంకం కలుగుతుందనే కోణంలో 'గోప్యత' పాటిస్తున్నారా? లేక 'మేడిపల్లి' మండల కేంద్రానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రావడం వల్ల 'ఎస్పీ అశోక్ కుమార్' బిజీగా ఉండడం వల్ల 'అధికారిక సమాచారం' అందించడాన్ని వాయిదా వేశారా? అన్నది అంతుచిక్కని 'మిస్టరీ'గా మిగిలిపోయింది!





ఖైరతాబాద్ డివిజన్ వెజిటేబుల్ మార్కెట్ వద్ద ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలను ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పీ.విజయా రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- నేటి సాక్షి, ఖైరతాబాద్

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

### గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు

### మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు



**నేటి సాక్షి, కరీంనగర్:** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

## బిజెపి ఇంటి సమస్య పరిష్కరించుకుంటే మంచిది: దానం



**నేటి సాక్షి, హైదరాబాద్:** బిజెపి పార్టీ అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటే మంచిదని కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు తమదే అని అన్నారు. ఈ సందర్భంగా దానం గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..సిఎం రేవంత్ రెడ్డి సవాల్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్వాగతించాలని సూచించారు. సికింద్రాబాద్ కుకేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలి? అని ప్రశ్నించారు. పేరుకే పసుపు బోర్డు.. కనీసం ఆఫీస్ కూడా లేదు అని విమర్శించారు. తన మంత్రి పదవి అధిష్టానం డిసైడ్ చేస్తుంది అని దానం నాగేందర్ పేర్కొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

**నేటి సాక్షి, హైదరాబాద్ :** కాలుకు సర్జరీ చేస్తే గుండెపోటుతో బాలుడు మృతి చెందాడని వైద్యులు చెప్పిన సంఘటన హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని టిఎక్స్ ఆస్పత్రిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏడేళ్ల బాలుడి కాలుకు దెబ్బతాకడంతో టిఎక్స్ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యులు కాలుకు చీము పట్టిందని ఆపరేషన్ చేయాలని సూచించారు. వైద్యం వికటించి బాబు మృతి చెందడంతో గుండెపోటుతో చనిపోయాడని వైద్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలుడు మృతి చెందాడని బాలుడి తల్లిదండ్రులు,బంధువులు ఆందోళనకు దిగారు.

# నిద్ర లేస్తారా! లేపుతారా?

### ఒరిగిన ట్రాన్స్ ఫార్మర్‌కు 6 ఫీట్ల స్తంభం సపోర్టు

### ఇదీ కోరుట్ల విద్యుత్ అధికారుల పని తీరు



'తంతె లేవనోడు.. గోకితె 'నిద్ర'లేస్తాడాన్నట్టుంది కరెంటోళ్ల నిర్లక్ష్యాన్ని చూస్తే.! కోరుట్ల విద్యుత్ అధికారుల మొద్దు నిద్ర ఎలా ఉంటుంది అంటే.. ప్రాణాలు పోయిన తర్వాత గాని మెలకువరాదు.! దీనికి ఇటీవలే..'వినాయక తయారీ కేంద్రాల' వద్ద జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఇద్దరు చనిపోయి 10 మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు. అంత పెద్ద సంఘటన జరిగిన తర్వాత కూడా ఈ కరెంటోళ్లకు చలనం రావట్లేదు.సాయిరాంపుర కాలనీలో.. స్మశానానికి వెళ్ళే దారిలో ఒక 'కరెంటు స్థంభం' మొన్నటి వర్షానికి ఒరిగింది. ప్రమాదకరంగా మారి ఏం క్షణాన నేలకూలుతుందో తెలీని విపత్కర పరిస్థితుల్లో ఉంది. ఓ వైపు తాడుతో కట్టి.. మరోవైపు ఆరు ఫీట్ల పిల్లర్‌ను సపోర్ట్‌గా పెట్టి చేతులు దులుపుకున్నారు.ఆ దారి వెంట వెళ్లే కాలనీ ప్రజలు కానీ.. శ్మశానంకు వెళ్లే వారు కానీ భయంభయంగా చూస్తూ వెళుతున్నారు.! ఇదే ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం ఏం ప్రజాప్రతినిధి ఇంటివద్దనో.. రాజకీయ ప్రముఖుల వార్డులోనో.. ఇంకెవరైనా విఐపి లు నివసించే ప్రాంతంలో ఉంటే..గంటల వ్యవధిలో 'రీప్లేస్' చేస్తారు.మరి 'సామాన్యులు' నివసించే ప్రాంతంలో ఉంటే..ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి 'సరిచేస్తారా'.!? అంటూ 'కామన్ మేన్' ప్రశ్నిస్తున్నారు.!!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం 8 జూలై 2025 హైదరాబాద్




# టీమిండియా సమష్టి విజయం




మొదటి టెస్ట్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత శుభ్‌మన్ గిల్, జట్టుపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీనికి తోడు ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ లో జస్ప్రీత్ బుమ్రా కూడా ఆడలేదు. ఆ తర్వాత భారత్ బౌలింగ్‌పై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వారు 20 వికెట్లు తీసుకోగలరా అని చాలా మందికి అనుమానం. కానీ ఆ అనుమానాలు తప్పని ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ నిరూపించారు. అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించారు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇది టీమ్ ఇండియాకు తొలి విజయం. ఈ విజయం టీమిండియా సమష్టి విజయంగా చెప్పాలి. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఆకట్టుకున్నాడు. తన క్లాస్ బ్యాటింగ్‌తో మనస్సులు గెలుచుకున్నాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) సాధించిన తర్వాత, రెండో ఇన్నింగ్స్‌లో కూడా అదే జోరు కొనసాగించాడు. సెంచరీ (161)తో దుమ్మురేపాడు. ఒక టెస్ట్‌లో అత్యధిక పరుగులు (430) చేసిన మొదటి భారతీయుడు, ప్రపంచంలోనే రెండో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ కోసం గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.మొదటి ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే ఆకాష్ దీప్ వరుసగా 2 వికెట్లు తీసి ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఆ తర్వాత మహ్మద్ సిరాజ్ కూడా సత్తా చాటాడు. సిరాజ్ లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పని పట్టాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6 వికెట్లు, ఆకాష్ దీప్ 4 వికెట్లు తీశారు. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ దీప్ టాప్ ఆర్డర్‌ను కూల్చివేశాడు. ఇది విజయానికి ప్రధాన కారణం. రెండో ఇన్నింగ్స్‌లో ఆకాష్ 6 వికెట్లు తీసి మ్యాచ్‌లో తన 10 వికెట్లు పూర్తి చేశాడు. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఒక్కొక్క వికెట్ తీశారు. మొదటి టెస్ట్‌లో భారత్ ఓడిపోవడానికి ఒక కారణం పేలవమైన ఫీల్డింగ్. ఆటగాళ్ళు 8 క్యాచ్‌లు వదిలేశారు, రెండో టెస్ట్‌లో మాత్రం టీమిండియా తప్పులకు అవకాశం ఇవ్వలేదు. ఫీల్టింగ్‌లో పురోగతి కనిపించింది. పరుగులు ఆపడం నుంచి స్లిప్‌లో మంచి క్యాచ్‌లు పట్టడం వరకు అన్నింటా అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. ఈ టెస్ట్‌లో మంచి ఫీల్డింగ్ కూడా విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది.మొదటి టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో భారతదేశం లోయర్ ఆర్డర్ పేలవంగా బ్యాటింగ్ చేసింది. కనీసం పోరాడకుండానే బ్యాట్‌లు ఎత్తేశారు. దీంతో ఇన్నింగ్స్ పేకమేడలా కూలిపోయాయి. ఇది మొదటి టెస్టు ఓటమికి ఒక కారణంగా మారింది. టాప్ ఆర్డర్ బాగా రాణించినప్పటికీ కనీసం వంద పరుగులు కూడా లోయర్ ఆర్డర్ చేయకపోవడం నిరాశ పరిచింది. కానీ రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో రవీంద్ర జడేజా (89), వాషింగ్టన్ సుందర్ (42) ముఖ్యమైన పాత్ర పోషించారు. మంచి ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోర్(587)చేయడంలో కీలక పాత్ర పోషించారు. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జడేజా 69 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు.రెండు ఇన్నింగ్స్‌లలో ఇంగ్లాండ్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ ఫ్లాప్ అయ్యారు. పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ పరుగులు చేయడంలో వారు ఫెయిల్ అయ్యారు. బౌలర్లకు అంతగా సహకరించని పిచ్‌లోకూడా భారత్ బౌలర్లు అద్భుమతైన బంతులు వేశారు. ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్‌ను బోల్తా కొట్టించారు. టాప్ 4 బ్యాట్స్‌మెన్ గురించి మాట్లాడితే, జాక్ క్రాలీ (19), బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0), జో రూట్ (22) మంచి ప్రారంభం ఇవ్వలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో క్రాలీ (0), డకెట్ (25), పోప్ (24), రూట్ (6) త్వరగానే పెవిలియన్‌కు చేరుకున్నారు.

### 58 ఏళ్ల రికార్డును చెరిపేసిన టీమిండియా

తొలి టెస్టు మ్యాచ్‌ను కోల్పోయిన భారత క్రికెట్ జట్టు రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. భారీ స్కోర్ చేసిన టీమిండియా ప్రత్యర్థిని దీటుగా ఎదుర్కొని అతి తక్కువ స్కోర్‌కు పరిమితం చేసి భారీ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో 58 ఏళ్ల రికార్డును శుభమన్ గిల్ జట్టు తిరగరాసింది. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 336 పరుగుల తేడాతో టీమిండియా చారిత్రక విజయం సాధించింది. చివరి రోజు వరకు సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ అద్భుతంగా రాణించి ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం అందుకుంది. యువ కెప్టెన్ శుభమన్ గిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. రికార్డు విజయం సాధించిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 1-1తో సమం చేసింది. మూడో టెస్ట్ జూలై 10వ తేదీ నుంచి లార్డ్స్ మైదానంలో జరుగనుంది. 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఆదివారం 72/3 స్కోర్ వద్ద చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ పోరాడలేకపోయింది. 271 పరుగుల వద్ద ఆలౌటైంది. బుమ్రా స్థానంలో వచ్చిన ఆకాశ్‌దీప్ (21.2-2-99-6) సంచలన ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ బ్యాటర్లు మైదానంలో నిలబడలేకపోయారు. తొలిసారి ఐదు వికెట్లు తీసి ఆకాశ్‌దీప్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు పడగొట్టిన ఆకాశ్‌దీప్ రెండో టెస్టులో మొత్తంగా 10 వికెట్లు తీయడం విశేషం. మిగతా బౌలర్లలో సిరాజ్, ప్రసిద్ద్ కృష్ణ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తలా ఒక్కో వికెట్ తీశారు. ఆఖరి రోజు మ్యాచ్‌ను డ్రాగా చేసుకోవాలని జేమీ స్మిత్ (88) తీవ్రంగా ప్రయత్నించినా అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి.'

# ఐసీసీ కొత్త సీఈఓగా సంజోగ్ గుప్తా



అంతర్జాతీయ క్రికెట్ మండలిసంజోగ్ గుప్తాను తమ కొత్త సీఈఓగా నియమించింది. సోమవారం ఆయన దుబాయ్‌లోని ఐసీసీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఐసీసీ హిస్టరీలో ఈ పదవిని చేపట్టిన ఏడో వ్యక్తిగా ఆయన నిలిచారు. సంజోగ్ గుప్తా ఇంతకు ముందు జియోస్టార్ స్పోర్ట్స్, లైవ్ ఎక్స్‌పీరియన్స్ విభాగం సీఈఓగా ఉన్నారు. ఈ కీలక పరిణామంలో ఐసీసీ సంజోగ్‌ను తమ వైపునకు తిప్పుకుంది. ఐసీసీకి ఏడవ సీఈఓగా సంజోగ్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆస్ట్రేలియాకు చెందిన జెఫ్ అలార్డైస్ నాలుగేళ్లు సీఈఓగా పనిచేశారు. జనవరిలో అతను రాజీనామా చేసిన తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది.ఐసీసీ సీఈఓ స్థానం కోసం 25 దేశాల నుండి 2,500 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. ఐసీసీ ఉపాధ్యక్షుడు ఇమ్రాన్ ఖవాజా నేతృత్వంలోని నామినేషన్స్ కమిటీ 12 మంది అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆ తర్వాత సీఈఓ స్థానానికి సంజోగ్ గుప్తా పేరును సిఫార్సు చేశారు. ఐసీసీ ఛైర్మన్ జయ్ షా ఆమోదం తెలిపిన తర్వాత, సంజోగ్‌ను ఐసీసీ సీఈఓగా నియమించారు.జియోస్టార్‌లో పనిచేసిన సంజోగ్ గుప్తా ఐసీసీకి మరింత ఆదాయాన్ని తీసుకురాగల వ్యాపార నైపుణ్యాన్ని కలిగి ఉన్నందున సీఈఓగా నియమించి ఉండవచ్చు.క్రీడా వ్యూహాలు, కమర్షియలైజేషన్‌లో సంజోగ్ గుప్తాకు అపారమైన అనుభవం ఉంది. ఇది ఐసీసీకి చాలా ఉపయోగపడుతుందని ఐసీసీ ఛైర్మన్ జయ్ షా అన్నారు. మీడియా రంగం నుంచి ఒక వ్యక్తి ఐసీసీకి సీఈఓ కావడం బహుశా ఇదే మొదటిసారి కావొచ్చు. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ గేమ్స్‌లో క్రికెటును చేర్చడం, క్రికెట్ కమర్షియలైజేషన్ నెక్ట్స్ లెవల్ కు వంటి పరిణామాల నేపథ్యంలో సంజోగ్ గుప్తా ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు స్వీకరించడం గమనార్హం.హాట్‌స్టార్, జియోల బ్రాడ్‌కాస్టింగ్ వ్యాపారాలు విలీనం అయిన తర్వాత ఏర్పడిన జియోస్టార్ సంస్థ చాలా పెట్టుబడులు పెట్టింది. ఈ సందర్భంలో అది ఇషాన్ ఛటర్జీని సీఈఓగా నియమించింది. ఛటర్జీ యూట్యూబ్ ఇండియా అధిపతిగా ఉండి గతేడాది(2024) జియోస్టార్‌లో చేరారు. ఇప్పుడు అతను సీఈఓగా నియమితులయ్యారు.

# టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే

**శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు**

**అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు**

**ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్**




టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అసాధారణ బ్యాటింగ్‌తోనే రెండో టెస్ట్‌లో ఓటమిపాలయ్యామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అన్నాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో అతను సుదీర్ఘ బ్యాటింగ్ చేయడంతో తమ బౌలర్లు, ఫీల్డర్లు అలసిపోయారని, ఎంత పుంజుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 608 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే ఆలౌటైంది. ఆకాశ్ దీప్(6/99) సంచల బౌలింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో డబుల్ సెంచరీ, సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్(269, 161)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడాన్ని సమర్థించుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా అన్ని విభాగాల్లో తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని తెలిపాడు. ముఖ్యంగా రెండు తప్పిదాలు తమ విజయవకాశాలను దెబ్బతీసాయని చెప్పాడు. 'ఈ మ్యాచ్‌లో రెండు క్షణాలు కీలకంగా మారాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్‌ను 200/5 కట్టడి చేసినప్పుడు మేం చాలా సంతోషించాం. కానీ వారిని త్వరగా ఆలౌట్ చేయలేకపోయాం. మా బ్యాటింగ్ సమయంలో 80 పరుగులే 5 వికెట్లు కోల్పోయాం. అక్కడి నుంచి తిరిగి పుంజుకోవడం చాలా కష్టం. ఈ రెండు తప్పిదాలే మా విజయవకాశాలను దెబ్బతీసాయి.టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కష్టమైన నిర్ణయమే. కానీ నేను ముందుగా చెప్పినట్లు ప్రత్యర్థిని 200/5 కట్టడి చేశాం. అప్పుడు అందరూ సంతోషించారు. కానీ ఆట జరుగుతున్నా కొద్దీ పరిస్థితులు మా కంటే భారత్‌కే ఎక్కువ అనుకూలించాయి. ఈ మ్యాచ్‌లో మా కంటే భారత పేసర్లు మెరుగైన ప్రదర్శన చేయడంపై ఎలాంటి ఆందోళన లేదు. మేం కూడా ప్రతిదీ ప్రయత్నించాం. ప్రణాళికలను మార్చాం. జట్టు విజయం కోసం చేయగలిగినదంతా చేశాం. కానీ ప్రత్యర్థి ఆధిపత్యం చెలాయిస్తున్నప్పుడు తిరిగి మూమెంటమ్ అందుకోవడం చాలా కష్టం. అది వరల్డ్ బెస్ట్ టీమ్ అయిన భారత్‌పై మరీ కష్టం.శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. అసాధారణ బ్యాటింగ్‌తో మా పతనాన్ని శాసించాడు. సుదీర్ఘమైన మ్యాచ్‌లో ఆఖరి రోజు బ్యాటింగ్ చేయడం చాలా కష్టం. మా ఆటగాళ్లంతా పూర్తిగా అలసిపోయారు. అయితే ఇది మళ్లీ మళ్లీ ఎదుర్కొనే పరిస్థితి. ఇందుకు అలవాటు పడాలి. జెమీ స్మిత్ జట్టులోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందకున్నా.. బ్యాట్‌తో అసాధారణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. సహజమైన ఆటతో చెలరేగుతున్నాడు. హ్యారీ బ్రూక్ ఆడిన విధానం అద్భుతం. అతని ప్రదర్శన మా విజయానికి సరిపోకపోయినా గొప్పది. ఈ ఓటమి గురించి చర్చిస్తాం. ఈ వారం మాకు కఠినంగా గడిచింది. . లార్డ్స్‌లో ఎలా పుంజుకుంటామో చూడాలి.'అని బెన్ స్టోక్స్ చెప్పుకొచ్చాడు.

# కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ మెరుగయ్యాడు

**ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు భారత్ అస్సలు భయపడదు**

**టీమిండియాపై సర్వత్రా ప్రశంసల జల్లు**

ఇంగ్లండ్‌తో రెండో టెస్ట్‌లో విజయం సాధించిన టీమిండియాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. ఆదివారం ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో టీమిండియాకు ఇదే తొలి విజయం. దాంతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టును మాజీ క్రికెటర్లు కొనియాడుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అవకాశం వచ్చినప్పుడల్లా అక్కసు వెళ్లగక్కే ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లు కూడా భారత్ విజయాన్ని ప్రశంసిస్తున్నారు. ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు భారత్ అస్సలు భయపడదని మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ అన్నాడు. శుభ్‌మన్ గిల్‌ను కోహ్లీ కెప్టెన్సీతో పోల్చడం సరికాదని నాజర్ హుస్సేన్ తెలిపాడు.'రెండో టెస్ట్ విజయంతో భారత జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. భారత్ ఆట చూస్తుంటే ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు ఏ మాత్రం భయపడమన్నట్లుగా ఉంది. జట్టులో ప్రతీ ఒక్కరిపై టీమ్‌మేనేజ్‌మెంట్ నమ్మకంతో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథిగా సత్తా చాటాడు. బ్యాటర్‌గానూ జట్టును ముందుండి నడిపించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌కు ఇది తొలి విజయం. చరిత్రలో నిలిచిపోయే క్షణాలు. ఈ ఉత్సాహంతో లార్డ్స్‌లో మరింత దూకుడుగా ఆడే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌పై 20 వికెట్లు తీయడం అతిపెద్ద అచీవ్‌మెంట్. టీమిండియా బౌలింగ్ కాంబినేషన్ బాగుంది. లార్డ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా కూడా జట్టుతో కలుస్తాడు. అప్పుడు టీమిండియా బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా మారుతోంది. ఇంగ్లండ్ బౌలర్ బషీర్ ఎక్కువగా పరుగులివ్వడం ఇంగ్లండ్‌కు నష్టం చేసింది.'అని మాంటీ పనేసర్ చెప్పుకొచ్చాడు.కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంతో మెరుగయ్యాడు. తొలి టెస్ట్‌లో అతను ఇతరుల సలహాలపైనే ఎక్కువగా ఆధారపడ్డాడు. డగౌట్ సూచనలను ఫాలో అయ్యాడు. కానీ రెండో టెస్ట్‌లో మాత్రం చాలా పరిణతి కనబర్చాడు. పంత్, కేఎల్ రాహుల్ సాయం తీసుకున్నా.. సొంతంగా నిర్ణయాలు తీసుకుంటూ నిఖార్సైన కెప్టెన్‌గా కనిపించాడు. అయితే శుభ్‌మన్ గిల్‌ను కోహ్లీతో పోల్చడం సరికాదు. గిల్ మైదానంలో చాలా ప్రశాంతంగా ఉంటాడు.'అని నాజర్ హుస్సేన్ చెప్పుకొచ్చాడు.

## ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్



టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహారాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహారాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ. కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరఫున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.

## కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలి

**ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్**



టీమిండియా విజయం సాధించాలంటే స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. కుల్దీప్ యాదవ్ టీమిండియాకు ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడని చెప్పాడు. తన యూట్యూబ్ చానెల్ వేదికగా భారత తుది జట్టు గురించి మాట్లాడిన మైఖేల్ క్లార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'భారత స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బ్యాట్‌తో అద్భుత ప్రదర్శన కనబర్చారు. రెండో ఇన్నింగ్స్‌లో చెరో వికెట్ పడగొట్టారు. అయితే కుల్దీప్ యాదవ్ లేకుండా టీమిండియాకు 20 వికెట్ల పడగొట్టే సామర్థ్యం ఉందా? కుల్దీప్ యాదవ్ టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు సిద్దంగా ఉన్నాడనుకుంటున్నా. అతను తుది జట్టులోకి వస్తే ఎక్స్ ఫ్యాక్టర్‌గా మారుతాడనేది నా అంచనా. రెండో టెస్ట్‌లోనే అతనికి అవకాశం దక్కుతుందని భావించా.'అని మైఖేల్ క్లార్క్ తెలిపాడు. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి విషయంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందో ఆసక్తికరంగా ఉందని క్లార్క్ తెలిపాడు. 'నితీష్ కుమార్ రెడ్డి ఏం చేస్తారో? అతన్ని కొనసాగిస్తారా? పక్కనబెడుతారా? చాలా ఆసక్తికంగా ఉంది. రెండో టెస్ట్‌లో అతను అంచనాలను అందుకోలేకపోయాడు. కానీ ఆస్ట్రేలియా గడ్డపై అతని సత్తా ఏంటో మనమంతా చూశాం.అతను జట్టుకు కావాల్సిన పరుగులు చేయడంతో పాటు కావాల్సిన ఓవర్లు బౌలింగ్ చేయగలడు. కానీ ప్రస్తుతం టీమ్‌మేనేజ్‌మెంట్ అతని గురించి సమాలోచనలు చేస్తుంది. బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నాడు కాబట్టి బౌలింగ్ విభాగంలో ప్రసిధ్ కృష్ణపై వేటు పడవచ్చు. బుమ్రా కోసం అతన్ని తుది జట్టు నుంచి తప్పించవచ్చు.'అని మైఖేల్ క్లార్క్ పేర్కొన్నాడు.

ప్రభాత
# నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
8 | హైదరాబాద్ | మంగళవారం 8 జూలై 2025




## ఎర్రటి చీరలో సామ్.. స్టన్నింగ్ లుక్స్!

స్టైలిష్ లుక్స్‌లో ఎప్పుడూ టాప్‌లో ఉండే సమంత తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేసింది. రెడ్ శారీ, హెవీ డిజైన్ ఉన్న బ్లౌజ్‌తో యాక్టివ్‌గా స్ట్రీట్‌లో వాక్ చేసిన ఫోటోలు చూసిన నెటిజన్లు, "సామ్ ఇన్ ఫైర్ మోడ్" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. డెట్రాయిట్ వీధుల్లో ప్రాజెక్టు షూటింగ్ సమయంలో తీసిన ఈ స్టన్నింగ్ లుక్ ఆమె న్యూయేజ్ ఫ్యాషన్‌కు బ్రాండ్ అంబాసడర్ అని మరోసారి రివీల్ చేసింది. ఈ లుక్‌లో సమంత ధరించిన రెడ్ చీరకు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయిన బ్లౌజ్ డిజైన్, అలాగే హైరస్టైల్, మేకప్ అన్ని మినిమల్‌గా ఉండటమే కాకుండా క్లాస్‌నెస్‌తో స్టైల్ బ్లెండ్ అయినట్టుగా కనిపించింది. నడకలోని ఆ కాన్ఫిడెన్స్, ఫేస్‌లో ఆ కళ ఆమె అందాన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి లక్షల్లో లైక్స్, వేలల్లో కామెంట్స్ రావడంతో ఆమె ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్తుంది. ఇక సమంత కెరీర్‌పరంగా ప్రస్తుతం బిజీగా ఉంది. ప్రస్తుతం రక్త బ్రహ్మండ అనే ప్రాజెక్టుతో పాటు ఓ షో హోస్ట్ చేయ-ఎబోతున్నట్లు టాక్. ఇటీవలే హెల్త్ ఇష్యూస్ నుంచి రికవరీ అయి మళ్లీ ఫిట్‌గా రీ ఎంట్రీ ఇచ్చిన సమంత, ఇప్పుడు రెగ్యులర్‌గా వర్కౌట్, పిలేట్స్, స్పిరిచువల్ ట్రావెల్స్‌తో మెంటల్‌గా స్ట్రాంగ్ గా ముందుకు సాగుతోంది. ఆమె లైఫ్ స్టైల్ యూత్‌కు పెద్ద ఇన్‌స్పిరేషన్. పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌లో ఎప్పుడూ ఓపెన్‌గా ఉంటూ, కొత్తగా ఏదైనా ట్రై చేయడంలో ముందుండే సమంత, ఇప్పుడు మళ్లీ తన ఫోటోషూట్‌లు, హెల్త్ అప్‌డేట్స్‌తో సోషల్ మీడియాలో జోరుగా కొనసాగుతోంది. ప్రత్యేకించి ఈ రెడ్ చీర లుక్ ఆమెను మళ్లీ ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చింది. ఫ్యాన్స్ అయితే "ఈ లుక్‌తో మళ్లీ సినిమాల్లో బోల్డ్ రోల్స్ చేస్తున్న సమంతని చూడాలని ఉంది" అని అంటున్నారు.





## సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

### స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడు-పొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది. అయితే రష్మిక కామెంట్స్‌పై నెటిజన్స్ తమదైన శైలిలో కామెంట్స్ చేస్తున్నారు. స్టార్స్ కూడా మనలానే మానవులే... వాళ్లకూ కుటుంబాలుంటాయి, బాధలుంటాయి' అంటూ పలువురు ఎమోషనల్ కామెంట్లు- పెడుతున్నారు.




## నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

### దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.




## కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మె-ుత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.




## కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ - చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
8 జూలై 2025


# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే పైచేయి

- అధికార కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న 6 గ్యారంటీలు
- ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలను భర్తీ చేస్తున్న ప్రభుత్వం
- హామీలను దశలవారీగా అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 7 :** పది సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అన్నింటిని అమలు పరుస్తుంది. ఆ మేరకు నారాయణ ఎట జిల్లాలోని ప్రజలను ఎవరిని కదిలించిన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తారని గ్రామాలలో జోరుగా చర్చలు వినిపి స్తున్నాయి. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల మహిళలు సుదూర ప్రాంతాలకు వెళ్లే పలు సౌకర్యం కల్పించిందని ఇక్కడి మహిళలు అనుకుంటున్నారు. అంతే కాకుండా ఉచితంగా విద్యుత్ సౌకర్యం ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరిచిందని ప్రజలు అంటున్నారు. 500 రూపాయలకు సిలిండర్లను అందించడం జరుగుతుందని గ్రామాలలో మహిళలు చర్చించు కుంటున్నారు. రైతుల విషయానికి వస్తే రెండు లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా రుణా మాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని రైతులు చర్చించు కుంటున్నారు. అంతేకాకుండా రైతు భరోసా పథకం కింద ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయల పంట పెట్టుబడికి అందించడం జరుగుతుందని రైతులు అంటున్నారు. గృహ



వసతి లేని ఇండ్లు లేని నిరుపేదలకి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఇందిరమ్మ గృహాలు అందించడం జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద పనిచేసే వారికి భూమిలేని కుటుంబాలకు ప్రతి సంవత్సరం 12000 రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఇక్కడ ప్రజలు అంటున్నారు. పది సంవత్సరాలుగా వాయిదా పడిన ఉపాధ్యాయుల ఖాళీలను ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని, పేద కుటుంబాలకు చదువుకునే విధంగా వారి పిల్లల కోసం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి రెండు భవనాలను ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ప్రజలు అను కుంటున్నారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకాలను అమలు పరుస్తున్నందుకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని మెచ్చుకుంటున్నారు. మూడు నెలలకు కుటుంబ రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా బియ్యం అందించడం పట్ల ప్రభుత్వంపై హర్షిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా అభివృద్ధి చేయలేని క్షేమ పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని కాంగ్రెస్ వాదులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ రాష్ట్రంలో అధిక స్థానాలు గెలిచి పై చేయిగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ వాదులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుల పేరిట కోట్లాది రూపాయలు ప్రభుత్వం ప్రజల సొమ్ము దుర్యోగం చేసిందని, రాకుండా విపరీతంగా అప్పులు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని గ్రామాలలో ప్రజలు యువకులు అనుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవినీతికి పాల్పడకుండా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చర్యలు తీసుకుంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలుపు తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఏ రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చి ప్రజల మదిలోనే కాంగ్రెస్ పార్టీ పోయిందని చెప్పవచ్చు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతతత్వ పార్టీ అని గ్రామాలలో యువకులు, ప్రజలు అనుకుం టున్నారు. నూతన అధ్యక్షుడిగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు వచ్చే శాసనసభ ఎన్నికల్లో 100 స్థానాలు మావినని ప్రగల్బాలు పలకడం హాస్యంగా ఉందని ఇక్కడి పలు పార్టీల వారు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఏమాత్రం స్థానాలు వచ్చే అవకాశాలు లేవని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాలలో అనుకుంటున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో నారాయణపేట జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు, యువకులు చర్చించుకుంటున్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## 9న కార్మికుల సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




**నేటి సాక్షి, నారాయణపేట, జులై 7 :** ఈనెల9న జరగబోయే కార్మికుల సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని ఏ ఐ యు టి సి నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ కోరారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల చట్టాలను తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని వివిధ కార్మికుల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమ్మె కార్యక్రమంలో ఆశ, అంగన్వాడి ఆశ, కార్మికులు బిల్డింగ్ కార్మికులు, అదేవిధంగా బీడీ కార్మికులు, ఆటో యూనియన్ వర్కర్స్ ఉత్వానికి వ్యతిరేకంగా ఈ మధ్యకాలం లో తీసుకొస్తున్న జీవోలను రద్దుపరిచే వరకు సమ్మెను కొనసాగించాలని ఆయన కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులపై కచ్చగట్టి అనేక చట్టాలను రూపుమాపి కొత్త చట్టాలను తీసుకురావడం ఎంతవరకు సమంజసమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు నడుములు బిగించి చైతన్యమై జిల్లాలోని ప్రతి గ్రామంలో సమ్మె కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహించేందుకు సహకరించగలరని ఆయన కోరారు. అనంతరం సమ్మె నోటీసు ఏఐటీయూ సీ ఆధ్వర్యంలో యజమా నులకు అందజేశారు. కార్మికులు నీరటి భాను, రాములు, బాలస్వామి, కథలప్ప, రాజు, మల్లేష్, నరసింహులు, కురుమూర్తి, చెన్నప్ప, బాల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా చెరువు మట్టి దందా!

- చెరువు మట్టి మాఫియాకు అడ్డాగా కూసుమంచి మండలం
- అనుమతుల పేరుతో పొలాల్లో మట్టి డంప్
- జెసిబిలను ఉపయోగిస్తూ మట్టి తోలకాలు
- కనీసం పట్టింపులేని ఇరిగేషన్ అధికారులు

**నేటి సాక్షి పాలేరు , జూలై 7 :** గతంలో మట్టిని నమ్ముకుని వ్యవసాయం చేసిన రోజులు చూశాము.. ఇప్పుడు అదే మట్టి అమ్ముకుంటూ దందా చేస్తూ లక్షల రూపాయల ఆదాయం సొమ్ము చేసుకుంటున్న రోజులు చూసే పరిస్థితులు దాపురించాయి.. నేడు అది కూడా చూస్తున్నాం.. మట్టి మాఫియా దందాకు చెరువులకు చెరువులు ప్రమాదపు అంచున ఉన్నాయి.. జేసీబీ ఓనర్ల అత్యాశ చెరువులు , కుంటలు మట్టి దందాకు అడ్డాలుగా మారాయి.. కూసుమంచి మండలంలో మట్టి మాఫియాకు ఇప్పుడు అడ్డు అదుపు లేదనే చెప్పాలి.. పొలాల్లోకి ఎరువుగా చెరువు మట్టి తోలుకుంటాం అనే అరకొర అనుమతులతో ఏకంగా పగలు , రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా మట్టి మాఫియాకు తెరతీశారు.. కూసుమంచి మండల పరిధిలో వ్యవసాయ పొలాల్లో డంప్ చేసి ఉన్న చెరువు మట్టి తరలింపు నిత్య కృత్యం... గతంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో వందల ట్రిప్పుల మట్టిని వ్యవసాయ భూమిలో డంప్ చేసి తమకు అనుకూలమైన సమయంలో చెరువు మట్టిని జెసిబి లను ఉపయోగిస్తూ ట్రాక్టర్ల సహాయంతో మట్టిని వ్యాపారంగా మార్చి అమ్ముకుంటూ దందా చేస్తున్నారు.. ఈ మట్టి మాఫియాకు ఎదురే లేదు అన్నట్టు వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది .. ఈ దందాకు జెసిబి ఓనర్లే ప్రధాన కారణం అనే విషయం బహిరంగ రహస్యం.. అయిన వీరి దందాపై అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదు..



### అనుమతుల మాటున పొలాల్లో మట్టి డంప్.

చేను,చేలక పొలాల్లో ఎరువు కోసం చెరువు మట్టిని రైతులు ఉపయోగిస్తారు.. దీని కోసం ఎకరాకు 10 లేదా 20 ట్రిప్పులకు ఇరిగేషన్ అధికారుల నుండి అనుమతులు తీసుకుంటారు.. ఇదే అదునుగా భావించి జెసిబి ఓనర్లు అనుమతుల పేరుతో వ్యవసాయ పొలాల్లో వందల ట్రిప్పుల చెరువు మట్టిని డంప్ చేస్తున్నారు.. డంప్ చేసిన మట్టిని వ్యాపారంగా చేస్తూ లక్షల రూపాయల ఆదాయం సొమ్ము చేసుకుంటున్నారు..

### బైండోవర్ కేసులకు మాకు యేలా భయం..

కూసుమంచి మండలంలో గతంలో మట్టిని వ్యాపారంగా చేస్తున్న జెసిబి ఓనర్లపై మండల తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ కేసులు నమోదయ్యాయి.. కేసులు నమోదు చేస్తూ మరల అనుమతులు లేకుండా మట్టి మాఫియాకు దిగితే కఠిన చర్యలు తప్పవని ,అవసరం ఐతే జెసిబిని సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ చర్యలు తప్పవని జెసిబి నిర్వాహకులను హెచ్చరించారు.. అయిన నాలుగు రోజులు ఆగినట్టే ఆగి మరల మట్టి మాఫియాకు తెరతీశారు.. దీంతో మాకు బైండోవర్ కేసులతో భయం యేలా అన్నట్టు ఉంది వారి తీరు.. వారి మాఫియాను అదుపు చేసేందుకు చర్యలు తుతూ మంత్రంగానే ఉన్నాయి.

### ఇరిగేషన్ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు ..

మట్టి మాఫియాకు ఇరిగేషన్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు ఎప్పటి నుండో ఉన్నాయి .. ముడుపులు చెల్లించుకున్నారు అందుకే జెసిబి ఓనర్లు ఒక్క మాట చెపితే చాలు అరకొర అనుమతులు వాటంతట అవే వస్తాయి అనుకోవడం కోస మెరుపు.. మట్టి దందాపై ఎవరైనా అధికారులకు పిర్యాదులు చేసిన ఇరిగేషన్ అధికారులు తమకేమీ పట్టనట్లు చూసి చూడనట్టు వ్యవహరిస్తారు అనే ఆరోపణలకు బలం కూడా ఉన్న అనేక సంఘటనలు ఉన్నాయి.. లక్షల రూపాయల ఆదాయం సొమ్ము చేసుకుంటున్నారు అనే విషయం తెలిసిన వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో మట్టి మాఫియాకు ఇరిగేషన్ అధికారుల సహకారంపై అనుమానాలు తలెత్తుతున్నాయి..

### మట్టి మాఫియాతో మత్స్యకారుల జీవితాలకు తలకొరివి..

చెరువులకు మనిషికి విడతీయలేని అనుబంధం ఉంది. ఏళ్లనాటి చరిత్ర కలిగిన చెరువులు ఇప్పుడు మట్టి మాఫియా వలన ప్రమాదపు అంచున ఉన్నాయి.. దీంతో మత్స్యకారుల బ్రతులను కూడా మట్టి మాఫియా ప్రభావితం చేస్తున్నారు. విచ్చలవిడి చెరువు మట్టి దందా వలన ఎక్కడికక్కడ చెరువులను తవ్వడంతో , చెరువులలో చేపల పెంపకానికి అడ్డుగా మారింది.. ఇటీవల చెరువుల్లో చేపల ఎదుగుదల సరిగ్గా లేదని మత్స్యకారుడు చెప్పడం



కోస మెరుపు.. దానికి ప్రధాన కారణం మట్టి మాఫియానే అనేది కఠోర సత్యం.. మట్టి మాఫియా ధనదాహం వలన చెరువుల్లో త్వరగా నాచు పెరిగే పరిస్థితి లేకపోవడమే దీనికి కారణం.. దీంతో మత్స్యకారుల జీవితాలను కూడా ప్రభావితం చేసింది మట్టి మాఫియా. ఇకనైనా అధికారులు స్పందించి మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు..

# పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

## ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై.వెంకట్రామారెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 7 :** నారాయణపేట జిల్లా ధన్వాడ సింగల్ విండో కార్యాలయానికి పంట రుణాల కింద రూ.20 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ధన్వాడ సింగల్ విండో చైర్మన్ వై. వెంకట్రామారెడ్డి తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ క్రాప్ రుణాల కింద ఒక ఎకరాకురూ, 40 వేల రూపాయల చొప్పున రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. ఇట్టి అవకాశాన్ని ధన్వాడ మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ధన్వాడ సింగల్ విండో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్ రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 7 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు సోమవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా భూత్పూర్ మండలం కప్పెట గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం రంగారెడ్డి తల్లి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల ఆ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే అదే గ్రామంలో సుధాకర్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కూడా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కప్పేట గ్రామంలో సవరయ్య కూడ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. దీంతో ఆ గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సవరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భూత్పూర్ మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ఆకుల శివా ఈనెల 6న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ని మార్చురీలో శివ పార్థీవ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బెల్లం టీ స్టాల్ ప్రారంభం

## పేట జిల్లా నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి



**నేటి సాక్షి నారాయణపేట :** జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేర్ గేటు దగ్గర ప్రసిద్ధి బెల్లం చాయ్ టీ స్టాల్ ను ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎస్, సూర్య మోహన్ రెడ్డి, మరికల్ ఎస్సై రాములు,ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు వీరన్న ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గొల్ల కృష్ణయ్య, షాపు ఓనర్ శ్రీకాంత్,రాము గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 7 :** నారాయణపేట జిల్లా లాలోని మరికల్ మండల కేంద్రంలో మొహరం పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. దన్వాడ, మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలైన మాధవరం, ఎలిగండ్ల,, కన్మనూరు జిన్నారం, గోటు ర్, కిష్టాపూర్, రామకృష్ణ పల్లి, తదితర గ్రామాలలో మొహరం వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రజలు తమ మొక్కులను చెల్లించుకున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అంధులు అన్ని రంగాలలో రాణించగలరు

- సరైన మార్గదర్శకం, శిక్షణ, అవసరమైన వనరులు అందితే వారు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించ గలుగుతారు: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**అంధులు అన్ని రంగాలలో రాణించేందుకు సమర్థులే వారికి సరైన మార్గదర్శకం, శిక్షణ, అవసరమైన వనరులు అందితే వారు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించ గలుగుతారు :జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు తిరుపతి రూరల్ తుమ్మలగుంట లోని కె వి ఎస్ పార్క్ లో. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహి స్తున్నారు. సోమవారం టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి క్రికెట్ అసోసి యేషన్ బ్లైండ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ డేవిడ్ జాన్ ,భారత జాతీయ అంధ క్రికెట్ జట్టుకు ప్రస్తుత కెప్టెన్ అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శక్తిని మాత్రమే కాదు, ఆత్మ విశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయి ఈ కారణంగా అంధులకు ప్రత్యేక క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని తెలిపారు. ఆంధ్ర నుండి ఆరు జిల్లాల జట్లు ఇందులో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లేందుకు ఎంతో తోడ్పడు తుందని తెలిపారు.. బైట్ ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ తిరుపతి ప్రెసిడెంట్ శేష సాయి, గట్ల ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, దివ్యంగా సేవా సమితి ప్రెసిడెంట్ ముని లక్ష్మి క్రీడాకారులు పాల్గొన్నారు.

# మన్యంకొండలో వైభవంగా శేష వాహన సేవ

- జిల్లా నలుమూలల నుండి తరలి వచ్చిన భక్తులు
- అలంకరణలో భక్తులకు స్వామివారి దర్శనం



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 7 :** మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన పుణ్యక్షేత్రాలలో ఒకటైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి స్వామి వారి శేష వాహన సేవ పవిత్ర పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన శేష వాహనంపై స్వామివారిని దేవస్థానం ముందున్న రథమండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరినామశ్చరణల మధ్య స్వామి వారి పవిత్ర ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం మండపం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని మళ్లీ శేష వాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేష వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. స్వామి వారిని చూసి వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన భక్తులు తన్మయం చెందారు. భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. విశేష దినోత్సవం సందర్భంగా స్వామిరిని రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ఈ సేవా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాస రాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి లతో పాటు దేవస్థానం సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, దేవస్థానం పురోహితులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై తగు చర్యలు తీసుకోవాలి

### తిరుపతి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాదు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తథాగాదుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి, కుల వివక్షతో బౌద్ధవులను అవమానించి-దురుసు ప్రవర్తనతో దళిత నేతలు గాయపరిచి-బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించి అప్రజాస్వామికంగా వ్యవహరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీద రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని నేడు తిరుపతి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ,రాష్ట్ర కార్యదర్శి మల్లారపు వాసు లు జిల్లా డిప్యూటీ కలెక్టర్ రోజా రాణి గారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు, మల్లెమొగ్గలు ఉమాపతి మాట్లాడుతూ మదనపల్లి లో బుద్ధుని కొండ మీద గల బుద్ధ భగవాన్ తలను నరికిన అసాంఘిక శక్తులను గుర్తించి అరెస్టు చేయాలని మదనపల్లి లో శాంతియుత నిరసన దీక్ష చేపట్టిన భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ గారిని అరెస్టు చేసి, పోలీసు స్టేషన్లో నిర్బంధించి అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో భౌతికంగా దాడి చేసి గాయపరిచి అక్రమ కేసులు బనాయించడం చాలా హేయమైన చర్య అని ,అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికి వదిలేసి తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అన్యాయాన్ని ప్రశ్నించిన అనేకమంది ఉద్యమకారుల పట్ల కుల అహంకార భావంతో అక్రమ కేసులు కట్టించిన ఘనత విద్యాసాగర్ నాయుడుకే దక్కుతుందని, ఏ జిల్లాలో లేని అప్రజాస్వామిక విధానాలను అన్నమయ్య జిల్లాలో అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వీరు మండిపడ్డారు. బుద్ధుని, బౌద్ధ అమరావతి రాజధాని పేరుతో వాడుకుంటూ సౌత్ ఆసియా దేశాల సహాయ సహకారాలు పొందుతున్న కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సొంత జిల్లాలో బుద్ధుని తల నరికిన ఉన్మాద ఘటనపై ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరం విషయం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గౌతమ బుద్ధుని తలనరిగిన ఉన్మాద దుర్ఘటనపై, అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామిక , అవినీతి చర్య పై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో త్వరలో చలో మదనపల్లి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పాలకుంట చౌడప్ప, జడ ప్రకాష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలపై అందరికీ అవగాహన ఉండాలి

### ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల సేవలు భేష్



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల లో మేడిపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల పని తీరు భేష్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ కుమార్ ఇట్లాంటి కార్యక్రమం తమ కాలేజీ లో ఏర్పాటు చేయడం పట్ల సంతోషంగా ఉందని, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్ ల పట్ల అవగాహన కల్పించడం చాలా మంచి విషయమని ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చెయ్యాలని అన్నారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నవీన్ విద్యార్థులకు సైబర్ నేరాలు, ఇన్సూరెన్స్ లు, ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో జులై 01 నుండి సెప్టెంబర్ 30 వరకు బ్యాంకింగ్ సేవలపై ప్రత్యేక కార్యక్రమం ఉంటుందని, ప్రతి గ్రామానికి ఒక బ్యాంకు బాధ్యత వహిస్తుందని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఖాతాలు లేని వారికి జన్ ధన్ ఖాతాలు తెరిపించడం,ఖాతాలున్నా వినియోగంలో లేకపోతే ఈ కేవైసీ చేయించడం, పీఎంఎస్బివై, పీఎంజేజేబివై, రూపే కార్డు ఆక్టివేషన్,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, లాంటి బ్యాంకు పథకాలు ప్రజలు చేరవేయ డమని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలపై ఫిర్యాదు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్, భవాని, లెక్చరర్లు లక్ష్మీ నారాయణ,మహేష్, రంజిత్,సాయి, లావణ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణం పూర్తి చేశారు తాళం వేశారు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 7 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హై స్కూల్లో 2023న అదనపు గదులు మంజూరు కావడం జరిగిందని సిపిఐ నారాయణపేట జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటేష్ తెలిపారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇట్టి పాఠశాలకు మూడున్నర లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కాంట్రాక్టర్ అదనపు గదులను పూర్తి చేయడం జరిగిందని ఆయన వివరించారు. బిల్లులు లేదని నిర్మాణం చేసిన అదనపు గదులకు తాళం వేశారన్నారు. విద్యార్థులు వరండాలలో కూర్చొని చదువుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. వెంటనే జిల్లా స్థాయి అధికారులు స్పందించి ధన్వాడ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం అదనపు గదులకు వేసిన తాళం తొలగించి విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా పాఠశాలలో హ్యాండ్ వాష్ నేటికీ పూర్తి చేయలేకపోయారని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి మాట్లాడుతూ జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. అధికారులు స్పందించి ఉర్దూ మీడియం పాఠశాలలో నిర్మాణం పూర్తి చేసిన అదనపు గదులకు వేసిన తాళం తొలగించి విద్యార్థులకు సౌకర్యంగా కల్పించాలని ఆయన అధికారులను కోరారు. సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# మరుగుదొడ్లలో కంప వేశారు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 7 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో లక్షలు పెట్టి మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇట్టి మరుగుదొడ్లకు కాంట్రాక్టర్ డోర్లు బిగించలేకపోయారు. డోర్లకు బదులుగా కంప వేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు వినియోగించలేకపోవడంతో బయట కు పోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరుగుదొడ్లు చర్యలు తీసుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు పేట జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 7 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గ్రామంలో సోమవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం 31 సంవత్సరాల విజయోత్సవ ఉత్సవాల సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ రామ్మోహన్ తో పాటు ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎంఆర్పిఎస్ కమిటీ సభ్యులు అఖిలపక్ష రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
8 జూలై 2025


# కల్వకుర్తికీ వస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు

**మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆరోపణ**

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 7 :** హైదరాబాద్ లోని సిగాచి ప్రమాదంలో 42 మంది చనిపోతే ఓ ప్రతిపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం బాధిత కుటుంబాలకు సానుభూతి కూడా తెలపలేదని మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. హైదరాబాద్ సీఎల్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. కన్నెపల్లి, కల్వకుర్తి పంప్ హౌస్ లు మీరు ఓపెన్ చేస్తారా.? మేము ఓపెన్ చేయాలా అని హరీష్ రావు మాట్లాడడం తగదన్నారు. మీరు కన్నెపల్లి, కల్వకుర్తి దగ్గరకు వస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కల్వకుర్తి పంపులు ప్రతి ఏడాది జులై చివరిలో లేదా ఆగస్ట్ ఒకటో తేదీన స్విచాన్ చేసి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారు, ఈసారి కూడా అదే విధానం అమలవుతుందన్నారు. కల్వకుర్తి నుంచి ఎప్పుడు నీళ్లు లిఫ్ట్ చెయ్యాలో... మాకు తెలుసన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన ప్రకారం మేడిగడ్డ దగ్గర కన్నెపల్లి పంప్ హౌజ్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి తర్వాత అన్నారం, సుందిళ్లకు నీటిని ఎత్తిపోయాలన్నారు. ఆ మూడు బ్యారేజీలను తప్పుడు సాంకేతిక టెక్నాలజీతో గత ప్రభుత్వం నిర్మించిందని, ఈ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్‌డీఎస్ఏ హెచ్చరిచ్చిందని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కుంగిన మేడిగడ్డ కన్నెపల్లి నుండి నీళ్లు లిఫ్ట్ చేయడం రాదని తెలిసి, రైతులను మభ్యపెట్టి, మోసం చేయాలని కుట్రలకు హరీష్ రావు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం, నిర్వాకం కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయింది, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కూడా ఇప్పటికీ ప్రమాదకర పరిస్థితిలోనే ఉన్నాయన్నారు. మేడిగడ్డలో నీళ్లు స్టోరేజ్ చేస్తే కూలిపోతది అని ఎన్ డి ఎస్ ఏ చెప్పింది, ఎన్ డి ఎస్ ఏ ను మేము అనుసరిస్తున్నామన్నారు. కృష్ణా జలాలను ఏపీ అక్రమంగా తరలించటం వెనుక అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కుట్రలన్నీ ఇప్పటికే బయటపడ్డాయి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే పోతిరెడ్డిపాడు కెపాసిటీ ఏపీ ప్రభుత్వం రెండింతలకు మించి 88వేల క్యూసెక్కులకు పెంచుకున్నది, రాయలసీమ లిఫ్ట్ స్కీమ్, ముచ్చుమర్రి నుంచి రోజుకు దాదాపు ఎనిమిది నుంచి పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లించు కుంటుంటే.. బీఆర్ఎస్ చోద్యం చూస్తూ, దొంగ చాటుగా సహకరించిందని ఆరోపించారు. నాడు మీ పాలన లో జగన్ ఆంధ్రప్రదేశ్ ముచ్చుమర్రి దగ్గర పెద్ద గండి పెట్టి మొత్తంగా 12 టీఎంసీల నీళ్లు తీసుకెళ్తే బీఆర్ఎస్ మౌనం వహించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 నుంచి 2014 వరకు ఏపీ అక్రమంగా 770 టీఎంసీలు కృష్ణా జలాలు తీసుకపోగా, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ పాలనలో ఏపీ ప్రభుత్వం ఏకంగా 1,225 టీఎంసీల నీళ్లు అక్రమంగా తీసుకుపోయినట్లు రికార్డులు ఉన్నాయన్నారు. బి ఆర్ ఎస్ చేసిన తప్పిదాల వల్ల ఆంధ్రప్రదేశ్ కృష్ణా నది నీళ్లు అప్పనంగా తీసుకెళ్లిందని ఆరోపించారు. నాడు బి ఆర్ ఎస్ పాలన లో తెలంగాణ ప్రయోజనాలను ఎలా తాకట్టు పెట్టారో, తెలంగాణ ను ఎలా మోసం చేశారో.. ఈ గణాంకాలే తెలియజేస్తున్నాయని అన్నారు. బి ఆర్ ఎస్ చేసిన దోపిడీ వలన తెలంగాణ 100 ఏళ్ళు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఫోన్ ట్యాపింగ్ చేయించి, వ్యక్తుల వ్యతిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వ్యక్తి, తెలంగాణ బాపు ఎలా అయితాడని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి లో ప్రధాన కారకుడు కేసీఆర్ అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఫోన్ ట్యాపింగ్ లు చేసి, బీఆర్ఎస్ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు. వాళ్ళు చేసిన అవినీతిపై విచారణ జరుగుతుంటే, బనకచర్ల ఇష్యూను ముందుకు పెట్టి, సమస్య ను పక్క దారి పట్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోరాటం చేస్తే బనకచర్ల ను తాత్కాలికంగా కేంద్రం ఆపిందని ఆయన గుర్తు చేశారు. గోదావరి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేపడుతున్న బనకచర్ల కు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



ఆరోపించారు. రైతులను ఏవిధంగా ఆదుకోవాలో, వాళ్లకు ఎరువులు ఎప్పుడు ఇవ్వాలో రైతు కుటుంబాల నుండి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బాగా తెలుసు అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే బిఆర్ఎస్ నేతలు ఓర్వ లేక పోతున్నారన్నారు. గత ఏడాది వానాకాలంతో పాటు ఇటీవల యాసంగి సీజన్‌లో భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర రైతాంగం రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేసిన విషయాన్ని పక్కదారి పట్టించి, హరీష్‌రావు తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కూలి పనికిరాకుండా పోయిన... గత వానాకాలంలో రాష్ట్రంలోని రైతులు 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారన్నారు. యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం మాజీ మంత్రి హరీష్ రావు అలవాటయింది, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ హరీష్ రావు అని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి విమర్శించారు. పదేండ్లలో బీ ఆర్ ఎస్ చేసిన తప్పులు, దుర్మార్గాలకు ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. మేడిగడ్డ, కల్వకుర్తి అంటూ ఇప్పటికీ రైతుల ను మోసం చేయాలని చూడడం దుర్మార్గపు చర్యాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు.

# గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు పనులకు మోక్షం

- **పెండింగ్ బిల్లుల చెల్లింపునకు డిప్యూటీ సీఎం హామీ**
- **మంత్రి భట్టి సానుకూల స్పందనతో గన్నేరువరం నేతల్లో ఆనందం**



**నేటిసాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు మార్గంలో డబుల్ రోడ్ పనుల నిలిపివేతకు కారమమైన పెండింగ్ బిల్లుల చెల్లింపునకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు మల్లుభట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులతో సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో భట్టిని కలిసినప్పుడు ఈ మేరకు ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. రూ. 71 కోట్లలో చేపట్టిన గుండ్లపల్లి-పొత్తూరు మార్గంలో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేయడంతో రోడ్డు పనులు అర్థంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, మరీ ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అవస్థలు పడాల్సి వస్తున్నదని వారు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ముందుగా కాంట్రాక్టర్ కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క పెండింగ్ బిల్లుల విషయమై శాఖ అధికారులతో మాట్లాడి ఆ బిల్లుల చెల్లింపులు చేపట్టేందుకు సత్వర చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంలో ప్రతి పక్షాల అనవసర ఆందోళనలతో ఆ ప్రాంత ప్రజలు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బిల్లుల చెల్లింపులు చేపడుతున్నందున పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆదేశించారు.

భట్టిని కలిసిన బృందంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితో పాటు కాంట్రాక్టర్ కమాలొద్దీన్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, చిట్కారి ఆనంద్ రెడ్డి, అలువాల కోటి, జువ్వాడి మన్మోహన్ రావు, చింతల శ్రీధర్ రెడ్డి, బొడ్డు సునిల్, సంగు వేణు, బద్దం సంపత్ రెడ్డి, దుండు మల్లేశం, చింతలపల్లి నర్సింహారెడ్డి, మాతంగి అనిల్, వరుకోలు వెంకట్, డాక్టర్ నర్సయ్య, తిరుపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళా మత్స్య కార్మిక కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు

**మండలం లో మొట్టమొదటి మహిళా మత్స్య కార్మిక కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు**



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ లో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు గూడెల్లి మల్లేశం ముదిరాజ్ ఆద్వర్యంలో గన్నేరువరం మండలంలో మొట్టమొదటి మహిళా మత్స్య కార్మిక సంఘం ఏర్పాటు చేశారు. అన్ని రంగాలలో మహిళలు దూసుకు వస్తున్నటువంటి తరుణంలో మత్స్య కార వృత్తి లో కూడా వారిని భాగస్వాములు చేయాలనే ఉద్దేశంతో ముదిరాజ్ మహిళా మత్స్యకార కోపరేటివ్ సొసైటీ రిజిస్టర్ నెంబర్ (%ఎ%687)ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ త్వరితగతిన సొసైటీ ఏర్పాటు కొరకు కృషి చేసినటువంటి కరీంనగర్ జిల్లా మత్స్యశాఖ డిఎఫ్ఓ విజయభారతి గారు మరియు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎఫ్ డి ఓ మంజుల ను శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళ సొసైటీ కి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే మహిళా సొసైటీ కి సహాయ సహకారాన్ని అందించిన జిల్లా ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్ కు మరియు వైస్ చైర్మన్ పెసర కుమారస్వామి ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# సూపరిపాలన లో తొలి అడుగు-ఇంటింటికి తెలుగుదేశం

**ఒకటో వార్డు లో సూపరిపాలన లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో ఎమ్మెల్యే**



**నేటి సాక్షి ప్రతినిధి, (చీరాల)జూలై 07 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది పాలనలో ప్రజలకి చేసిన పరిపాలన భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన సూపరిపాలన లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా చీరాల నియోజవర్గం చీరాల పట్టణంలోని 1 వ వార్డు రామనగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని, అదేవిధంగా ఇంకా ప్రజలు ఏమైనా సమస్యలను బాధపడుతుంటే ఆ సమస్యలు తక్షణమై పరిష్కారించాలని అధికారులకు అదేశాలు చేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ సీఎం జగన్ రాష్ట్రాన్ని అర్థికసంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక సియం చంద్రబాబు సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం , ప్రజలకు సమస్యలు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదోన్నతితో మరింత బాధ్యతా పెంచుతుంది

**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 7 :** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడం తో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ బద్రూ నాయక్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారినిలి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ గారు నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హక్, ఆర్ఐ నరసింహ, హెడ్ కానిస్టేబుల్ బద్రూ నాయక్ అల్గొన్నారు.

# అక్షరాభ్యాస కార్యక్రమం



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో సోమవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. మరియు ఆత్మకూరు వన్శిక పుట్టినరోజు వేడుకను జరిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నపిల్లల అందరిని కూడా గ్రామ ప్రజలు, తల్లులు అందరూ కూడా పిల్లలకు పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండటానికి మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లులను కోరడం జరిగింది. తర్వాత ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ కూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి, జిల్లాపరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, మదర్స్ కమిటీ సభ్యులు, ప్రి స్కూల్ పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పిస్ ఆవిర్భావ దినోత్సవం



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదుంపల్లి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శనిగరపు కాంత ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మహేందర్ మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు సీపెల్లి వనిత అంజమ్మ మండల ఉపాధ్యక్షులు రాచర్ల భూమయ్య బొమ్మెన దయాకర్ ప్రధాన కార్యదర్శి కొత్తూరు బాబు కోశాధికారి కుంటాల లక్ష్మరాజం సీనియర్ నాయకులు తడగొండ తిరుపతి తడగొండ లక్ష్మణ్ దూల దుబ్బన్న శ్రీధర్ దీకొండ రాజు బలుసుల శ్రీనివాస్ మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన ప్రేమ్ కుమార్ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామలో.. యువకుడు కుంభం శ్రీశైలం యాదవ్ కుమారుని తొట్టెల ఫంక్షన్ కార్యక్రమానికి వచ్చి ఆశీర్వదించిన యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్. వట్టెల లింగం యాదవ్ , దశరత్ , కర్నేకోట నరేష్ , తదితరులు పాల్గొన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## పామాయిల్ సాగుపై రైతులు మొగ్గు చూపాలి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** ప్రతి రైతు పామాయిల్ పంట సాగు వైపు మొగ్గు చూపాలని 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఉమ్మడి చిత్తూరు జిల్లా జోనల్ మేనేజర్ వెంకట మురళి అన్నారు. సోమవారం మండలంలోని రావిళ్ల వారిపల్లిలో చిట్టిబాబు సాగు చేస్తున్న పామాయిల్ తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చు అని తెలిపారు. అనంతరం పలువురు రైతులకు పామాయిల్ పంట సాగుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం క్లస్టర్ అధికారులు రెడ్డప్పనాయుడు, దేవరాజులునాయుడు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిస్ 31 ఆవిర్భావ దినోత్సవం



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండల లింగంపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తర్రె శంకరయ్య మరియు లింగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు తర్రె చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్యాల రవి, లింగాల శంకర్, తర్రే కొండయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాకర్స్ వార్షికోత్సవం

### నూతన సభ్యులు, క్లబ్బుల ఏర్పాటుకు కృషి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి, జూలై 7 : ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా సభ్యులను, క్లబ్బులను ఏర్పాటు చేయడానికి కృషి చేయనున్నట్లు ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి తిరుపతిలో శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి ప్రసంగించారు. డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ స్థాయిలో లక్షలాది మంది సభ్యులతో వాకర్స్ అసోసియేషన్ లు నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నాయి అన్నారు. వాకర్ సభ్యులకు వివిధ ఆసుపత్రులలో డిస్కౌంట్ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నెలలో పార్వతీపురంలో జరిగే ఇంటర్నేషనల్ వాకర్స్ సమావేశానికి అన్ని వాకర్స్ అసోసియేషన్ లోని ముఖ్య నేతలను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఐఎంఏ అధ్యక్షులు ఆర్ఆర్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి, దేహ దారుఢ్యానికి నడక ముఖ్యమన్నారు. నగర పరిధిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులను, ఇతర ప్రముఖుల ను ఘనంగా సన్మానించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో డాక్టర్ రవి రాజు, ఆర్ఆర్ రెడ్డి, మాధవ నాయుడు, కోనేటి రవి రాజు, కృష్ణ ప్రసాద్, సాంబశివారెడ్డి, బాలాజీ, కృష్ణమూర్తి, సాయి కృష్ణమరాజు, సుకుమార్ రాజు, వెంకట్ రాయల్, శాంబోల హరినాథ్, అధిక సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికే తలమానికంగా సుపరిపాలన ఏకైక లక్ష్యం

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**నేటి సాక్షి ప్రతినిధి (బాపట్ల) జూలై07 :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని భాగంగా బాపట్ల పట్టణంలోని 29, 28, 27 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలం లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందు తున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే వచ్చిన ఆయా సమస్యల పరిష్కారాని కి కృషిచేస్తామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్యఘర్ పథకాన్ని ఆమలుకు కృషి

### వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**నేటి సాక్షి ప్రతినిధి,(బాపట్ల జిల్లా)జూలై07 :** బాపట్ల జిల్లాలో పి.ఎం.సూర్య ఘర్ పధము క్రింద ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతం గా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం సూర్యఘర్ పథకాన్ని పూర్తిస్థాయిలో ఆమలు చేయడానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డివిజనల్ అభివృద్ధి అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని ఆయన చెప్పారు. పీఎం సూర్య ఘర్ కార్యక్రమం రిజిస్ట్రేషన్లు ముందంజలో ఉన్న జె. పంగులూరు మరియు నగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారులను జిల్లా కలెక్టర్ అభి నందించారు. సంతమాగులూరు, మార్టూరు, కొరిశపాడు, కొల్లూరు, బాపట్ల, వేమూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సూర్యఘర్ రిజిస్ట్రేషన్లు చేయడం లో నిర్లక్ష్యంగా ఉన్నారని పద్ధతి మార్చుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు డి.ఆర్.డి.ఏ ఏ.పి.ఎంలు గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన చెప్పారు. జిల్లాలో పి4 కార్యక్రమం బాగా ఆమలు జరిగిందని ఈ విషయంపై ముఖ్యమంత్రి నుండి అభినందనలు వచ్చాయని కలెక్టర్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, డి.ఆర్.డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్



డైరెక్టర్ వెంకటేశ్వర రావు, జిల్లారవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శివ పార్వతి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి ,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### పేట ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ ను కలిసిన భీష్మరాజ్ ఫౌండేషన్ బృందం



**నేటి సాక్షి,నారాయణపేట, జిల్లా, 7 :** నారాయణపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని అక్కడి నుండి అప్పక్ పల్లి నూతన భవనంలోకి ఇటీవల మార్చారు. ఆసుపత్రి మార్పుతో రోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పక్ పల్లిలోని నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ ను వారి కార్యాలయం లో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి చర్చించారు. ఆసుపత్రి తరలించడం వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్ స్పందిస్తూ.. ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తు న్నామని తెలిపారు. ఆసుపత్రికి ప్రతి 15 నిమిషాలకు ఒక ఆర్టీసీ బస్సు నడు-స్తుందని వివరించారు. ఆసుపత్రికి రోగుల వెంట వచ్చేవారు కూర్చునేందుకు కుర్చీలు లేవని, భీష్మరాజ్ ఫౌండేషన్ తరుపున కుర్చీలను అంద జేయాలని కోరగా, అందుకు రాజ్ కుమార్ రెడ్డి సాను కూలంగా స్పందించారు. త్వరలోనే కుర్చీలను అంద జేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ సూపరిం టెండెంట్ ను కలిసిన వారిలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, నర్సింహ నాయుడు, శివరాజ్, ఎం.సంతోష్, మన్నె గోపాల్, వై.సంతోష్, నందుకుమార్, ఆశోక్, శ్రీనివాస్, నాగురావు, నర్సింహ, కృష్ణ యాదవ్, రాజు, రాము తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం

### ఎస్సై అనిల్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి,(చెరుకుపల్లి) జూలై 07 :** మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెరుకుపల్లి ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. మాదక ద్రవ్యాలను పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన చెరుకుపల్లి సెంటర్లో ఆటో యజమానులకు తల్లిదండ్రులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా మంది యువత మాదకద్రవ్యాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లితండ్రు లు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గుర్తించాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు చిన్నారులు మాదక ద్రవ్యాలు సేవి స్తున్నట్లు మీ దృష్టికి వస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించా లన్నారు. తమ పిల్లలు కాదుగా తమకు ఎందుకులే అనుకునే భావనతో ప్రజలు ఉండవద్దని రానున్న రోజుల్లో తమ పిల్లలు కూడా డ్రగ్స్ కు అలవాటై ఇబ్బంది పడితే ఆ బాధలు తెలుస్తాయన్నారు. ఇప్పటికే అనేకమందిని గుర్తించి ఈగల్ టీం ఆధ్వర్యంలో వారికి కౌన్సిలింగ్ చేసి యువతలో మార్పు తీసుకు వస్తున్నామని, మాదకద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తున్న సేవిస్తున్న మాకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించాలని కోరారు. ఈగల్ టీమ్ ఇంచార్జీ దుర్గా ప్రసాద్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## భూసేకరణ రైతులకు న్యాయం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలం లో ఫార్మాసిటి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కీలకపాత్ర పోషించింది. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేకంగా చేపట్టిన చర్యలతో, నష్టపోయిన రైతులకు ఎకరా భూమికి గుంట చొప్పున భూమిని ఇవ్వాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రైతులకు పట్టాలు పంపిణీ చేయబడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ పట్టాలకు ప్లాట్ నంబర్లు కేటాయించ బడుతుండటంతో, కందుకూరు మండల టీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల బీఆర్ఎస్ నేతలు



తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## శ్రీశ్రీశ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయ జాతరకు హాజరైన పేట భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 7 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జాతర మహోత్సవాల సందర్భంగా సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ



ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధు-సూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టును ఖండించిన బిఆర్ఎస్ నాయకులు

**నేటిసాక్షి/మంగపేట :** ములుగు జిల్లా కేంద్రం లో శాంతియుత నిరసన కార్యక్రమానికి మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో వెళ్తున్న బిఅర్ఎస్ పార్టీ నాయకులును మంగపేట పోలీస్ లు అక్రమంగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్బంగా బిఅర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లాలో శాంతియుత నిరసన కార్యక్రమం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎందుకు ఇంత ఉలుకు భయం, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం ఏంటి భారత రాజ్యాంగంలో తప్పు చేసిన వారిని మందలిస్తే అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతి యూతంగా ధర్నా చేస్తామంటే గృహ నిర్భంధం అరెస్టులు ఈ పోలీస్ దూచర్యను మండల బిఅర్ఎస్ పార్టీ తరుపున ఖండిస్తున్నాం అరెస్ట్ అయినవారు మంగపేట మండల సొసైటీ చైర్మన్ చైర్మన్ తోట రమేష్ తాటి కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ బడిశా నాగరమేష్ నూతిలకంటి ముకుందం కొమరం ధనలక్ష్మి




కాడబోయిన నరేందర్ చల్లగురుగుల తిరపతి సీనియర్ నాయకులు మలికంఠి శంకర్ రావుల రమణ యాగ్గడి అర్జున్ బుట్టో అయూబ్ హుసేన్ మూగల రమేష్ కర్రీ శ్రీను కుదురుపాక చిట్టిబాబు గుండారపు రమేష్ గౌని రమేష్ సుంకోజు ప్రశాంత్ బడిశా నవీన్ సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య గుడివాడ శ్రీహరి మునిగేల నరేష్ పూజారి సతీష్ మూగల రాము ఇందారాపు రమేష్ బట్ట వీరాస్వామి మడకం రమేష్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# కార్మిక వర్గ సమ్మెలో వ్యవసాయ కార్మికులు పాల్గొనండి

- పెరిగే ధరలు కంట్రోల్ చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలం
- రేషన్ దుకాణాలలో 14 రకాల సరుకులు ఇవ్వాలి

**నేటి సాక్షి కొమురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 7 :** జులై 9న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం తలపెట్టిన జనరల్ సమ్మె లో గ్రామీణ ప్రాంత పేదలు వ్యవసాయ కార్మికులు చిన్న సన్న కారు రైతులు కవులు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ముంజం ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ధరలు ఆకాశాన అంటుతున్నాయని వీటిని కంట్రోల్ చేయడంలో ఘోరంగా విఫలం చెందాడని అన్నారు పెరిగిన ధరల కను గుణంగా కనీస వేతనాల జీవోని సవరించి వేతనాలు పెంచలేదన్నారు సుప్రీం కోర్టు కనీస వేతనం 18000 ఆ సంగటిత కార్మికులకు ఇవ్వాలని చెప్పిన మోడీ ప్రభుత్వం పట్టినట్లుగా వ్యవహరిస్తుంది తక్షణమే వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 600 లకు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం. రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు 14 రకాలు ఇవ్వాలని కోరుతున్నాం కేరళలోని వామపక్ష ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు 14 రకాల సరుకులు ఇస్తుందని చిన్న రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వగలిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వదని అడిగారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం సేకరించకుండా ఎఫ్సీఐ గోదాములను నిర్వహించకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ లను ఏ విధంగా కాపాడుతుందని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లు గ్రామీణ పట్టణ పేదలకు కట్టి ఇస్తామన్నమాట ఆచరణలో అమలు కాలేదు అన్నారు ఇండ్లు ఇండ్ల స్థలాలు కావాలని పేదలు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారని ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి ఉంటే ఇండ్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షలు మోడీ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పనిని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో 12 కోట్లు ఉన్న పని దినాలను 6.5 కోట్లకు తగ్గించిందని వేతనాన్ని 307 రూపాయలకు పెంచింది. కానీ బడ్జెట్లో ఒక పైసా కేటాయించలేదని చెప్పారు పని దినాలను 200 రోజులకు పెంచాలని పట్టణ పేదలకు ఇబ్బంది పెట్టాలని డిమాండ్




ఉపాధి సీనియర్ మెట్లను గుర్తించాలి. దళితులు గిరిజనులపై జరుగుతున్న హత్యలు అత్యా చారాలను అరికట్టకు పోగా నిందితులకు రక్షణగా ప్రభుత్వం ఉంది. మరొకవైపు రాజ్యాంగంలో పొందు పరిచిన ప్రజా స్వామ్యం లౌకిక తత్వం సామ్యవాదం పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ మంత్రులు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతున్న ప్రధాని నోరు విపకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని ఆయన తెలిపినారు

# రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడెమొక్కులు చెల్లించిన అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి. అశోక్ కుమార్, ఇన్స్పెక్టర్ ఎన్ .రాజేందర్, గౌట్టం గిరి ఆలయ సిబ్బంది ఉన్నారు.




# రఘునందన్ రావును పరామర్శించిన బీజేపీ నేతలు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు మాట్లాడుతూ...ఇటీవల కాలి శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి,మాజీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు గంగాపురం అమరేందర్ రెడ్డి మరియు జిల్లా దిశ కమిటీ సభ్యుడు అంబోజి శ్రీనివాస్ లు ఎంపీ ని పరామర్శించారు.



# దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్టకు అహ్వానం



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో బోరు నర్సాపూర్ గ్రామంలో గౌరారం వాగు ఒడ్డున స్వయంబుగా వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఈనెల 9 10 తేదీన శ్రీ సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజుల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవానికి మండలంలో ప్రముఖులు స్థానిక ఎస్ఐ టీవీఆర్ సూరి తహసీల్దార్ తోట రవీందర్ ఏంపిడిఒ బద్రు నాయక్ లను కలిసి ఆహ్వాన పత్రిక అందించి మా అహ్వాన మేరకు దేవత మూర్తుల విగ్రహాల ప్రతిష్ట కు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొంది ఆలయ అభివృద్ధికి అందరి సహాయ పడాలని కోరారు ఈ కార్యక్రమంలో శివసత్తుల సంఘం అధ్యక్షులు ఆలయ పూజారి మానపల్లి వేణు స్వామి పల్లపు హరిష్ స్వామి తుక్కాని భాగ్యలక్ష్మి మెట్టు స్వరూప జజ్జి దశాలమ్మ గుగులోత్ తిరుపతమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ జన్మదిన వేడుకలు

## ఎమ్మార్పీఎస్ 31 వ. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేటిసాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల పరిధిలోని గ్రామాల్లో జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన మరియు ఎంఆర్పిఎస్ 31 వ.ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ గన్నేరువరం మండల ఇన్చార్జి ఆడిపు నరసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ గన్నేరువరం మండల అధ్యక్షులు రేపాక బాబు మాదిగ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం సామాజిక ఉద్యమాలు నడిపి ఆరోగ్యశ్రీ వృద్ధులకు వితంతువులకు పెన్షన్ పెరగడానికి 4.కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచి ఉద్యమాలు నడిపి తెలుగు నేల మీద బడుగు బలహీన వర్గాలకు పక్షాన నిలవడం జరిగిందన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ సంపత్, కవ్వంపెల్లి రాజయ్య , కవ్వంపల్లి రాజకుమార్, మునీందర్, రామంచ ఈదయ్య, వెదిరి విజేందర్, శంకర్, నవీన్, కల్లేపల్లి కొమురయ్య, నాగరాజు, చిలుముల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదు కార్యక్రమం

## ఖిల్లా ఘనుపూర్‌లో టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** ఖిల్లా ఘనుపూర్ మండల కేంద్రంలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో.. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులుగా శివ, ఉపాధ్యక్షులుగా పుష్ప, కార్యదర్శిగా సాయి, సోషల్ మీడియా ఇన్చార్జులుగా శ్రీలత, శిరీషలను నియ మించారు. అలాగే సాయి తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ కమిటీ మెంబర్‌గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేష్ గౌడ్ మరియు స్టేట్ జనరల్ సెక్రటరీ బెస్త యాదగిరి మాట్లాడుతూ: విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీసి, ని సన్మార్గం లో నడిపిస్తూ,వారి హక్కుల కోసం పోరాడేలా తయారు చేయడం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# సాయం చెక్కు పంపిణీ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన అర్మూరి లక్ష్మి కి మాజీ మంత్రి జీవన్ రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 56వేల సాయం చెక్కు మంజూరైంది. కాగ సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సాయం చెక్కును లక్ష్మికి అందించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




# జూనియర్ సివిల్ జడ్జ్ గా సంకెపల్లి జాహ్నవికి

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** వేములవాడ పట్టణం నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన సంకేపల్లి జాహ్నవికి వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్ అనిల్ జాదవ్ మాట్లాడుతూ... వేములవాడ బార్ అసోసియేషన్ నుండి జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వేములవాడ బార్ అసోసియేషన్ నుండి ఎన్నికైనందుకు మీఅందరి ముఖాల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఇలాగే ఆసక్తి ఉన్న జూనియర్, సీనియర్ న్యాయవాదులకు మీ బార్ అసోసియేషన్ నుండి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. న్యాయ వాదులకు ఎలాంటి సందేహాలు సలహాలు కావాలన్నా భయపడకుండా సంప్రదిస్తే తగిన సలహాలు సూచనలు ఇస్తానన్నారు. జాహ్నవి జవహర్ లాల్ నెహ్రూ విద్యాసంస్థలలో శిశు నుండి డిగ్రీ వరకు ఎంతో కష్టపడి చదివి లా పూర్తి చేసి జూనియర్ సివిల్ జడ్జిగా సెలక్ట్ అయిన జాహ్నవిని ఆదర్శంగా తీసుకొని బాగా ప్రిపేర్ అయి జడ్జిలుగా, పీపీలుగా ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు జనార్ధన్, కార్యదర్శి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్థానిక యువతకు ఉద్యోగం కల్పించాలి

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 7 :** ఎస్ పి ఎం మేనేజ్‌మెంట్. మరియు సబ్-కలెక్టర్, శ్రద్ధ శుక్ల కు మెమోరం ఇవ్వడం జరిగింది. అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను అందించమని పైన పేర్కొన్న విషయాన్ని పురస్కరిచుకొని తమకు స్థానికంగా. ఐటిఐ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్. మరియు. బీఎస్సీ డిగ్రీ. చదువుకున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పిచాలని విజ్ఞాప్తిని పరిశీలించాలని కోరుతూ మేమోర్యాండం ఇవ్వడం జర్గింది. ఎస్ పి ఎం.కంపెని 2018 సంవత్సరంలో పునః ప్రారంబం తర్వాత స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల ను కల్పి స్తామని స్థానికేతరులకు అవకాశాల ను కల్పిస్థూ స్థానికులను పట్టిచుకోవడం లేదు. ధ్ధాదాపు 1000 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ రాయితీలు (ముడు సరుకు, పన్ను, భ్యాంకు ఋణం) పొంది, నిర్లక్ష్యంగా ఎస్ పి ఎం యాజమాన్యం వ్యవహారిస్థుంది. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ ఆద్వర్యంలో స్థానిక నిరుద్యగ యువత ఐన ఐటిఐ,(41)పాలిటెక్నిక్, ఇంజనీరింగ్(41 )మరియు డిగ్రీ బిఎస్సి & బి.కామ్‌తో (60) అర్హత గల 150 అభ్యర్థులతో స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని ఎస్ పి యం యాజమాన్యాపికి మరియు సబ్-కలెక్టర్, కాగజ్నాగర్ మెమోరాండంను ఇవ్వడం జర్గింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఎన్ ఎస్ యు ఐ జిల్లా కన్వీనర్ .ముజామిలుద్దిన్ హైమద్, నాయకులు శ్రీనీవాస్, శ్రీకాంత్.అఖిల్ మరియు స్థనిక నిరుద్యోగులు పాల్గొనడం జర్గింది.




# అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

**ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల్ ఇంచార్జ్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో వేడుకలు**





**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండల కల్వకోల్ గ్రామం లో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ ఉప అధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ , కొండని మహేందర్ మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం మాదిగల ప్రయోజనాల వరకే పరిమితం కాకుండా అన్ని అణగారిన కులాల సంక్షేమం కోసం కృషి చేసింది అని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్య శ్రీ, ఆసరా పెంక్షనులు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల ఉద్యోగాలు , మహిళల కోసం పాస్ట్ ట్రాక్ కోర్టులు మొదలైనవి ఎమ్మార్పీఎస్ పోరాడి సాధించింది అని అన్నారు. ఈ ఫలితాలు అన్ని వర్గాలు పొందుతున్నారు అని అన్నారు. అందువల్ల సమస్త అణగారిన కులాలకు కేంద్ర బిందువుగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుంది అని అన్నారు. మూడు దశాబ్దాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించాం అని అన్నారు. అదే విధంగా మహేశ్వరం మండలం కేంద్రంలో అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. నిర్వహించిన గ్రామాలు.. కల్వకోల్, మాన్సన్ పల్లి, పెండ్యాల, దుబ్బచర్ల, గట్టుపల్లి, సుభాన్పూర్, మాణిక్యమ్మ గూడ, అమీర్పేట, గొల్లూరు, నాగిరెడ్డి పల్లి, తుమ్మలూరు తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ, తొంట జంగన్న మాదిగ, కుమార్ మాదిగ, సంతోష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, మల్లేష్ మాదిగ, అర్జున్ మాదిగ, శంకరయ్య మాదిగ, గణేష్ మాదిగ, ఆరడి వెంకటేష్ యాదవ్, శాయిని జైపాల్ రెడ్డి, బొజ్జం కిస్టయ్యా యాదవ్, పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్, రామకృష్ణ గౌడ్, కొండని శేఖర్, బడుసు నాగరాజు, మల్లేష్ యాదవ్, రాములు మాదిగ, తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య , ప్రేమరాజ్, పెంజర్ల రాఘవేందర్,శ్రీకాంత్, ఎర్ర నవీన్ కుమార్, బావయ్య, కొండని శ్రీను, చంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు

- **మహేశ్వరం గడ్డపై ఎమ్మార్పీఎస్ జెండా**

**దుబ్బచర్ల గ్రామంలో పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**



**మన సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని దుబ్బచెర్ల గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ 60వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని కల్వకోల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండని కుమార్ మాదిగ, ఉపాధ్యక్షుడు పెంజర్ల భాస్కర్ మాదిగ, కొండని మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎం.ఆర్.పి.ఎస్ కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని అణగారిన వర్గాల హక్కుల సాధనకు కృషి చేసిందని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల కోసం పాస్‌ట్రాక్ కోర్టులు వంటి పలు అభివృద్ధి పథకాల సాధనలో ఎం.ఆర్.పి.ఎస్ కీలకపాత్ర పోషించిందని తెలిపారు. మూడు దశాబ్దాలుగా జరుగుతున్న ఏ, బి, సి, డి వర్గీకరణ పోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ వేడుకలు మహేశ్వరం మండలంలోని కల్వకోల్,మాన్సన్ పల్లి, పెండ్యాల, దుబ్బచెర్ల, గట్టుపల్లి, సుభాన్పూర్, మాణిక్యమ్మ గూడ, అమీర్పేట్, గొల్లూరు, నాగిరెడ్డిపల్లి, తుమ్మలూరు తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఎం.ఆర్.పి.ఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎం.ఎస్.పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,తొంట జంగన్న మాదిగ, కుమార్ మాదిగ, సంతోష్ మాదిగ,శ్రీకాంత్ మాదిగ, మల్లేష్ మాదిగ, అర్జున్ మాదిగ, శంకరయ్య మాదిగ, గణేష్ మాదిగ, ఆరడి వెంకటేష్ యాదవ్, శాయిని జైపాల్ రెడ్డి,బొజ్జం కిస్టయ్య యాదవ్, పులిమామిడి పార్వతాల్ గౌడ్,బక్కని అశోక్,రామకృష్ణ గౌడ్, కొండని శేఖర్, బడుసు నాగరాజు, మల్లేష్ యాదవ్, రాములు మాదిగ, తిరుమలి కృష్ణ, తిరుమలి జంగయ్య, ప్రేమరాజ్, పెంజర్ల రాఘవేందర్, శ్రీకాంత్, ఎర్ర నవీన్ కుమార్, బావయ్య, కొండని శ్రీను, చంద్రయ్య తదితరులు.

# వి.ఎస్.కేర్ హాస్పిటల్ ప్రారంభం




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ ఎక్స్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వి.ఎస్.కేర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పోరెడ్డి భాస్కర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి,గజ్జెల రాంచందర్,హాస్పిటల్ యాజమాన్యంలో డా.రామ్ ప్రదీప్ మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా మల్టీస్పెషాలిటీ సేవలపై సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హాస్పిటల్ అధికారి డా.రామ్ ప్రదీప్ సంకల్పం ప్రకటించారు.

# నాణ్యతతో రోడ్డు పనులు పూర్తిచేయాలి

**అధికారులకు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దమ్మ తాండ నుండి కొత్తూరు వరకు మంజూరైన రోడ్డుపనులను మాజీ మంత్రి,మహేశ్వరం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- గ్రామస్థులు భారీగా రాకపోకల కోసం ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నా రోడ్డుపై గుంతలు,దుమ్ము ధూళితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వీలైనంత త్వరగా పనులను పూర్తిచేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# హనుమాన్ షెడ్డు శంకుస్థాపన

**కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బురుజు హనుమాన్ దేవాలయం వద్ద నూతన షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి తో కలిసి మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రముఖులు, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటం



**నేటి సాక్షి,వేమనపల్లి :** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు ఎన్నో రాజీలేని పోరాటాలు నిర్వహించి వర్గీకరణ సాధించారని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి చెన్నూరి అశోక్ తెలిపారు. నీల్వాయిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జులై 7న చిన్న గ్రామంలో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని వివరించారు. నీల్వాయి ప్రాథమిక పాఠశాలలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎంఎస్ఎఫ్ ఇన్చార్జి వేల్పుల ఉదయ్ కిరణ్,చెన్నూరి పురుషోత్తం, ఇగురం జగన్, రామచంద్రం, రమేష్, కళ్యాణ్, అకిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని సోమవారం ఉమ్మడి మండలంలో వేడుకలు ఘనంగా జరిపారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జీ చెన్నూరు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకనపల్లి సతీష్ లు హజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగల హక్కులు రిజర్వేషన్ల సాధనకై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈదు మూడిలో మందకృష్ణ మాదిగ ఆలోచన స్ఫూర్తితో పురుడు పోసుకున్న ఎమ్మార్పీఎస్ నేడు ఆ లక్ష్యాన్ని సాధించి బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హక్కుల సాధన కోసమే కాకుండా సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా నిలబడి తరగతుల హక్కులు రిజర్వేషన్లపై పోరాడిన మహనీయుడని ఆయన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి సంతోష్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘువర్ధన్, వాడ్కాపురం రవి, సుంకే తిరుపతి, అరెల్లి అనిల్, ఓరుగంటి నగేష్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంతెన లక్ష్మణ్, నియోజకవర్గం అధ్యక్షులు దూడ భూమయ్య, ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దొనకొండ శంకర్, దావుల నారాయణ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## ప్రతి సోమవారం ప్రజావాణి కి జిల్లా అధికారులు ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావ్వాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి లు పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 78 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 37, కలెక్టరేట్ కు 6, జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 29 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఖాదీ కార్మికుల ప్రోత్సాహించుటకు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా ఖాదీ వస్త్రాలు ధరించి హాజరు కావాలన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవన భృతి పెంపొందించుటకై స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు ఆయా స్టాల్స్ సందర్శించి వస్తు సామాగ్రి, తిను బండారాలను కొనుగోలు చేసినచో స్వయం సహాయక సంఘాలను ప్రోత్సాహం కల్పించివచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

### DEET గోడ పత్రి ఆవిష్కరణ

జియం ఇండస్ట్రియల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ తెలంగాణ DEET గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చే ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మరియు నైపుణ్యం కలిగిన వ్యక్తులకు శుభవార్తగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగలు పొందడానికి వీలుగా ఉచిత నమోదు చేసుకోవాలని నమోదుకై గోడ పత్రికలో సూచించిన స్కానర్ తో మొబైల్ ద్వారా స్కాన్ చేసి బయోడేటా నమోదు చేసినట్లయితే ప్రవేటు ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డిబిసిడివో పుష్పలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## పిడి ఎస్ యు గంజిపేట రాజు-బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ యందు ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో పిడి ఎస్ యు గంజిపేట రాజు హాజరై మాట్లాడుతూ.. ఆవాజ్ రాష్ట్రంలో మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనుకబాటుతనం వంటి సమస్యల తో పాటు లౌకిక,ప్రజాస్వామ్య,పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని వారన్నారు. ఈ రాష్ట్ర మహాసభలు జులై 13, 14, తేదీలలో గద్వాల పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నాము అన్నారు. ప్రధానంగా మన భారత దేశ రాజకీయాలు మైనార్టీల చుట్టూ తిరుగుతున్నాయి. వందల సంవత్సరాలుగా అన్న తమ్ముళ్ల కలిసిమెలిసి బతుకుతున్న ప్రజల మధ్య విభజన గీతలు గీస్తున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో విద్వేష,విష బీజాలు ప్రజల మదిలో నాటుతున్నది. మరోవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ దానిని సవరణ చేయాలని ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను,ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించాలి. మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహలు,అపార్థాలని దూరం చేయాలి. మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించాలి. లౌకికవాదాన్ని,మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లాలి. మొదటిరోజు రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, ఎదు-రవుతున్న సవాళ్లు అనే అంశంపై సెమినారు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు తదితరులు హాజరయ్యారు.

# చివరి ఆయకట్టు వరకు నీటి అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండలం పరిధిలో ర్యాలంపాడు రిజర్వాయర్ ద్వారా కుడి కాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా కృష్ణమ్మ తల్లి కి పూజలు నిర్వహించి నీటి విడుదల చేయడం జరిగినది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ర్యాలంపాడు రిజర్వాయర్ పంప్ హౌస్ ను ప్రారంభించి రైతులకు సకాలంలో నీటిని అందించే చేశారు. రైతులు సమన్వయంతో నీటిని వృధా చేయకుండా వినియోగించుకోవాలి అని పేర్కొన్నారు ఎమ్మెల్యే మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో రైతులకు వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటూ రైతు భరోసా, రైతు రుణమాఫీ, చేయడం వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధంగా వరి కొనుగోలు కేంద్రాలను చేయడం జరిగినది. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులకు సిద్ధం కావడం జరుగుతుంది కావున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు గాని ఈ సంవత్సరం నీటిని విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు ప్రతి సన్నకారు రైతులకు సాగునీరు అందించాలనే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డి.ఆర్ విజయ్, డి.వై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, సంఘం నర్సింహులు, తిమ్మప్ప, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ బరిలో బోయిని అభిషేక్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్:** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన బోయిని అభిషేక్ భారతీయ జనతా పార్టీలు వివిధ హెూదాలో పని చేసిన అనుభవం రానున్న స్థానిక ఎలక్షన్లలో గునుకుల కొండాపూర్ గ్రామ ఎంపీటీసీ బరిలో ఉంటున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు మద్దతు తెలిపి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని, అన్నారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు తో ఈసారి పోటీ చేసి విజయం సాధిస్తా అని తెలిపారు.

# బోనాల మహెూత్సవానికి ఆహ్వాన పత్రిక

## అందుకున్న కిచ్చన్న లక్ష్మారెడ్డి, భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంరామకృష్ణపురం డివిజన్లోని ఖిల్లా మైసమ్మ దేవాలయంలో ఈ నెల 20-07-2025 నుండి 03-08-2025 వరకు జరిగే బోనాల మహెూత్సవం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ కి అందజేశారు. ఈ సందర్భంగా ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్ (సురేష్),డైరెక్టర్ సందీప్, ఆలయ కార్య నిర్వాహకులు మురళీ కృష్ణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ గౌడ్,కే.మహిందర్ గౌడ్ తదితర కార్యకర్తలు హాజరై ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

# పలువురిని పరామర్శించిన మాజీ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పర్యటించి పలువురికి పరామర్శ అందించారు. ముందుగా ముంజంపల్లి మాజీ సర్పంచ్ చొప్పదండి పద్మ-బుచ్చిలింగం అనారోగ్యంతో ఇటివలే ఆసుపత్రిలో చికిత్స పొంది రాగా వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కొలుకోవాలన్నారు. పాతగుడూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పు రాజయ్య అత్త ముక్తి లస్మవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబంను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు సాయిని మనోహర్ రావు తండ్రి నారాయణ రావు అనారోగ్యంతో మరణించగా దినకర్మకు హజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పడిదం నారాయణ, సీనియర్ నాయకులు వ్యాల్ల రాంరెడ్డి, పడిదం వెంకటేష్, గాధం బాస్కర్, చొప్పదండి సురేందర్, మహిపాల్ రెడ్డి, కొమ్ము సంజీవ్, చందు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఖబ్రస్థాన్లో సెంట్రల్ లైటింగ్ పనులను శ్రీకారం



**నేటి సాక్షి చెన్నూరు రూరల్:** జైపూర్ మండలం ఇందారం గ్రామంలో ఉన్న ఖబ్రస్థాన్లో రూ. 2.50 లక్షల నిధులతో మంజూరైన సెంట్రల్ లైటింగ్ తెలంగాణ రాష్ట్ర లేబర్ మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు పనులకు ఘనంగా ప్రారంభం తో స్థానిక ప్రజలు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు యూత్ కాంగ్రెస్ చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ స్వయంగా పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి గడ్డం వివేక్ వెంక టస్వామి కి , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో జమా మసీదు ఇమామ్ జియా ఉల్ హఖ్, మసీదు ప్రెసిడెంట్ యూసుఫ్, వైస్ ప్రెసిడెంట్ అన్వర్ అలీ, జనరల్ సెక్రెటరీ జహీరుద్దీన్, క్యాషియర్ మొయిజుద్దీన్, గ్రామ ప్రముఖులు రఫీక్, ఖాలిద్, ఆరిఫ్, ఫసియొద్దీన్, నవాజ్ తదితరులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16 మంగళవారం 8 జూలై 2025

# గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై హెూంశాఖ సహాయ మంత్రికి వినతి

**నేటిసాక్షి, రాయికల్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్స్ కు గత నాలుగు నెలల నుండి వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విద్య సంవత్సరం ప్రారంభమై 2 నెలలు గడుస్తున్నా ఇంకా మా రెన్యూవల్ ఆర్డర్ రాలేదని తమకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ గెస్ట్ లెక్చరర్లు సోమవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్కు వినతి ప్రతం అందజేసరు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రాల సాయికృష్ణ రాయికల్లో విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం టీజీపీఎస్సీ జేఎల్ నియామకాల వల్ల దాదాపు 1300 మంది ఉద్యోగాన్ని కోల్పోయి రోడ్డున పడ్డారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగ భద్రత 12 నెలల జీతము ఎంటిఎస్ చేయడం వంటి అంశాలను పరిశీలించి తమరి మా యొక్క సమస్యలపై సిఎం రేవంత్రెడ్డికి విన్నవించాలని కోరినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా 430 జూనియర్ కళాశాలలో



దాదాపు 2000 అతిథి లెక్చరర్లు పనిచేస్తున్నారని, గత సంవత్సరం 1300 మంది డిస్టర్బ్ అయ్యారని మా సమస్యలు అన్నింటి పైన కులంకశంగా చర్చించి మాకు న్యాయం కల్పించాలని కోరినట్లు వివరించారు. తమ సమస్యలను పురస్కరించుకొని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్, రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించాల్సిందిగా కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రాంబాబు లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, నాగేశ్వరి లు పాల్గొన్నారు

# అన్నదాత..! సుఖీభవ..!!

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1536 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న పేదలకు, అన్నార్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. సోమవారం అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, తమ్మల సంతోష్, సగ్గు రాహుల్, వంగల శ్రీధర్, ఏరెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఎసిఎం స్ప్రే



**నేటి సాక్షి,వేమనపల్లి:** వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు నీల్వాయి కేజీబీవి,బాలుర ఆశ్రమ పాఠశాలల్లో వైద్యాధికారి డా.రాజేష్ ఆధ్వర్యంలో దోమల మందు స్ప్రే చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దోమల వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని పై అధికారుల సూచన మేరకు హాస్టల్ లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా దోమల నివారణకు ఎసిఎం స్ప్రే చేయించడం జరిగిందని అన్నారు.వీరితో ఎస్ఓ మయూరి,హెల్త్ అసిస్టెంట్ బాపు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగల హక్కుల సాధనకే ఎంఆర్పీఎస్ పోరాటం

### ఎంఆర్పీఎస్ పట్టణ అధ్యక్షులు కల్లేపల్లి విక్రమ్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట (రేగుంట ప్రసాద్) :** మాదిగల హక్కుల సాధనకే ఎంఆర్పీఎస్ పోరాటం చేస్తుందని ఎంఆర్పీఎస్ పట్టణ అధ్యక్షులు కల్లేపల్లి విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎంఆర్పీఎస్ ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. ముఖ్యంగా దళితుల్లో ఉప వర్గీకరణ ద్వారా మాదిగలకు న్యాయం జరిగేలా నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహించిందన్నారు. ఇక రాజకీయ రిజర్వేషన్ లు సాదించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి శివ కుమార్, చాతరాజీ , గోల్కొండ సత్తన్న, చిప్పకుర్తి నారాయణ, దర్శనాల నవీన్ కుమార్, గోడిసెల రాజేష్, అయిల్లా రాజలింగు, రమేష్, నరేష్, వంశీ, నవీన్, స్వామి, చుంచు రమేష్, రవి తేజ, గితేష్, మేకల దిలీప్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని కుటుంబానికి చేయూత



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పడాల సాగరిక కుటుంబానికి ఆమె క్లాస్మేట్స్ సోమవారం అండగా నిలిచి ఆర్థిక చేయూతను అందించారు. అదే గ్రామానికి చెందిన 2007, 2008 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు రూ.31వేల ఆర్థిక సాయం అందించారు. సాగరిక తల్లి క్యాన్సర్ బారిన పడి వైద్య సేవలు పొందుతుండగా ఈ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆమె వైద్య ఖర్చులకు సాయం అందించి గొప్ప మనసు చాటుకున్నారు.

# మహిళలకు అన్ని రంగాలలో అధిక ప్రాధాన్యత

### అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో భాగంగా వరంగల్ డిఆర్డీఓ జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యుల సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంతో స్వయం సహాయక సంఘాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తుందన్నారు. త్వరలో మహిళా శక్తి కింద పెట్రోల్ బంకులు ఇస్తామన్నారు. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొంటూ వినూత్నంగా ఆలోచించి చిన్నచిన్న వ్యాపారాలు చేసి ఆర్థిక సమృద్ధి సాధించాలని అన్నారు. మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో,



బుధవారం గ్రామ స్థాయిలో సంబరాలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాయన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సభ్యులకు సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, అదనపు డిఆర్డీఓ రేనుకదేవి, డిపిఎంలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలి

### సూర్యాపేట జిల్లా ఆదివాసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు బాబు నాయక్

**నేటి సాక్షి కోదాడ ప్రతినిధి (అనంతగిరి) :** పెద్దపూసల కార్తి మొదటి మంగళవారం జులై 8వ తేదీన చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజుసీత్ల భవాని( గోడ్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఆదివాసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు బాబు నాయక్ కోరారు.మొదటి పండుగ, ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని, గో సంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రా ల్ (మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల, జాతి పెద్దల. కుల పెద్దల, కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని అన్నారు.కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని బానోతు బాబు నాయక్ కోరారు.



# నానో యూరియాతో సత్ఫలితాలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వ్యవసాయ రంగంలో నానో యూరియాతో సత్ఫలితాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా ప్లస్ మరియు నానో డిఏపి పై జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో డ్రోన్ ద్వారా నానో యూరియా ద్వారా పొలాల్లో వేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్ల వాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నదని అన్నారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొట్ట మొదటి సారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత ఓ భారతీయుడిని ఇది దేశానికే గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం అందించే నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పిం చుటకు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలతో సమావేశాలు




నిర్వహించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు ప్రదర్శన నిర్వహించి నానో యురియాను ఎలా ఉపయోగించాలి రైతులకు ప్రత్యక్షంగా చూపించా లన్నారు. నానో యూరియా వాడకం వల్ల అధిక దిగుబడి, ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, పర్యావరణహితం కలుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంతో తెలంగాణకు పచ్చనిశోభ

### వేములవాడలో మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హరితహారంను వనమహెూత్సవం అని పేరు మార్చారు తప్ప గత రెండు సంవత్సరాలుగా మొక్కలు నాటిన దాఖలాలు ఎక్కడ లేవని మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అన్నారు. సోమవారం హరితహారం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అశోకుడిని స్ఫూర్తిగా తీసుకొని మాజీ సీఎం కేసీఆర్ మొక్కలు నాటి హరిత తెలంగాణ చేశాడని అన్నారు. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో అడవులను నరికేస్తున్నారని అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ



కోసం మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామతీర్థపు రాజు, కందుల క్రాంతి కుమార్, వాసాల శ్రీనివాస్, సిరిగిరి చందు, గోపు గణేష్ ,బియ్యాల ప్రమోద్, గ్రీన్ హరిత సేన జిల్లా జిల్లా ఇంచార్జి కమల్ గౌడ్ , వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి నీరటీ కుమార్, టౌ న్ ఇన్చార్జి సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
8 జూలై 2025


# ఎర్రజెండా ఎగిరినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది

## సిపిఐ పార్టీ పెదల రాజ్యం కోసమే ఏర్పడి పోరాడుతున్నది



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జిల్లా అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వయసున్నారని మల్దకల్ సీపీఐ మండల మహాసభల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు విమర్శించారు అలాగే మల్దకల్ మండల కేంద్రంలో విఠలాపురం చెన్నయ్య అధ్యక్షతన జరిగిన నూతన మండల కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా బి.ఆంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈనెల జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ లో జులై 23న జరిగే సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిస్తూ..ప్రపంచంలో 150 దేశాలలో సమ సమాజ కోసం పీడిత తాడిత ప్రజల కోసం ప్రజల సమస్యలపై నిరంతరం నిస్వార్థంగా ప్రశ్నిస్తున్నటువంటి పార్టీ ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని కొనియాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సరికాదని ఆయన ధ్వజమెత్తారు. ఈ దేశంలో కుబేరులు చేస్తున్న టువంటి మోసపూరితమైన వ్యాపారాలు రాజకీయాల గురించి ఆయన ప్రజలకు తెలియజేశారు. మతం ముసుగులో మతం మత్తుతో ప్రజలలో మనస్పార్థాలను పెంచుతూ.. ఐక్యతకు తావు లేని సమాజాన్ని తయారు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ.. భారతదేశంలోని ప్రజల అనుబం ధాలను చిన్నా భిన్నం చేస్తూ కొంతమంది రాజకీయాలు చేయడం ఎంత వరకు సమంజసం అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా మల్దకల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మల్దకల్ మండల కార్యదర్శిగా గుంటన్న గారి రంగన్న ఎల్కూర్. సహాయ కార్యదర్శులు మద్దల బండ తిమ్మప్ప విటలాపురం చెన్నయ్య. కమిటీ సభ్యులు, గొంగడి గారి వెంకటేష్. తిమ్మప్ప.రాజు.కిష్టన్న రత్నం.రాముడు. చిన్న ఆంజనేయులు.ఉదయ్ కుమార్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# బాధితులకు బాసటగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

## 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) చిత్తూరు :** చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు... ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీజ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్ల గ్రామానికి చెందిన యన్.నాధముని( 42,746), జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి (44,195), ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష (35,917), పుంగనూరు,తేరువీధికి చెందిన బి.విజయకుమార్ (2,00,000), ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి (1,15000), వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు (2,09,945), చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు ( 51,385), తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు (6,28,372) ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియ జేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

# మందకృష్ణ మాదిగ 60వ పుట్టిన రోజు వేడుకలు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని బేగంపేట, గూడెం, తోటపల్లి, కల్లెపెల్లి, గాగిల్లాపూర్, గుగ్గిళ్ళ, పేరుక బండ, ముత్తన్నపేట పలు గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలతో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడలిలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ సాధకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టిన రోజు వేడుకలు సోమవారం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, మాదిగ అమరవీరుల స్మృతిలో రెండు నిమిషాల మౌనం పాటించారు. ఆ తరువాత జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు సన్నివేశంలో పాల్గొన్నారు. మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు మాట్లాడుతూ 1994లో ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామం నుండి ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం గౌరవ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలుగా సామాజిక న్యాయాన్ని సాధించేందుకు ముందడుగు వేసింది. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పింఛన్, ఉచిత రేషన్, ఆసరా పింఛన్, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ ఎస్టీ చట్ట పరిరక్షణ వంటి పథకాల సాధనకు లబ్దిదారుల పక్షాన పోరాటం చేశారు. 59 కులాలకు వర్గీకరణ రూపంలో రిజర్వేషన్ అందించారు. అతని సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారం అందించి గౌరవించిందని తెలిపారు. మంద కృష్ణ మాదిగ పేదల పక్షాన అబినవ అంబేద్కర్ లా, సామాజిక న్యాయ యోధుడిగా నిలిచారని, ఆయన జీవిత లక్ష్యానికి సంఘాలంతా తోడుండాలని పర్శరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మచ్చ రాజేశం, రాంచంద్రం, మల్ల అశోక్, లింగాల లక్ష్మణ్, బోనగిరి మహేందర్, లింగం,శ్రవన్,లింగాల సురేష్ కుమార్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, పాల్గొన్నారు.

# క్షణ మాత్ర అనుభూతే బ్రహ్మానందం- బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ






**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** భగవంతుని దర్శనం చేసుకున్నప్పుడు ఆ క్షణంలో కలిగే అనుభూతే బ్రహ్మానందం అని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 4వ రోజు సోమవారం వైభవంగా జరిగింది. సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ వేముల ప్రభాకర్ డాక్టర్ అరుణ దంపతులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శక్కరి వెంకటేశ్వర్ దంపతులు గురువందనం చేశారు. ప్రవచనంలో భాగంగా భగవత్ దర్శనానికి వెళ్ళినప్పుడు అప్పటి వరకు మనసులో ఉన్న ఆలోచనలన్నీ దూరమై దైవ దర్శనం కాగానే ప్రత్యేక అనుభూతి పొందుతామన్నారు. అలా క్షణ మాత్రం కలిగిన అనుభూతి శాశ్వతంగా కావాలని కోరడంతోనే బ్రహ్మ మానస పుత్రునిగా, నారద మహర్షి అవతరించాడని వివరించారు. నాస్తికులకు, వ్యసనపరులకు మనం దూరంగా ఉండాలని, వారు తమ ఆలోచనలు, వాదనలతో మనల్ని కూడ చెడగొట్టే అవకాశం ఉంటుందన్నారు. మన దైనందిన జీవితంలో పరపతి, రికమండేషన్, డబ్బు ఉపయోగించి అన్ని పనులు చేసుకోవచ్చు కానీ, ఆ పరమాత్మున్ని మాత్రం మనం చేసిన పుణ్య ఫలంతోనే సాధించుకోగలమని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నిర్వాహకులు భోగ శ్రీధర్, చౌడారపు శ్రీనివాస్, పొటూరి చిన్న రాజన్న, ఎనుగందుల శ్రీనివాస్, రుద్ర సుధాకర్, పడిగెల పవన్, వనపర్తి చంద్రం, కంటాల రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకలు



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో సోమవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొని సంప్రదాయ ఉత్సాహంతో వేడుకలను జరుపుకున్నారు. అమ్మవారి ప్రతిమను తయారు చేసి, గోరింటాకును దంచి పరస్పరం చేతులకు అలంకరించడం వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి శరణ్య, శ్రీనిధి మేనేజర్ రాణి, మెప్మా ఆర్పీలు జయసుధ, రమ్య, అనిత, సుమలత, రవళి, అనూష, శ్యామల, లావణ్య, పల్లవి, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ అశ్విని, జూనియర్ అసిస్టెంట్ సుష్మ, ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలిపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి జైలు శిక్ష

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలి పై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5వేల500 జరిమాన విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి నారాయణ సోమవారం కీలక తీర్పు చెప్పారు. రాయికల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని ఓ గ్రామానికి చెందిన వృద్ధురాలు ఒంటరిగా నివాసిస్తూ ఉండేది 2022నసెప్టెంబర్19న అదే గ్రామానికి చెందిన నిందితుడు పుట్ట గంగ రాజం(60) అనే వ్యక్తి వృద్ధ మహిళ పై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసు అధికారులు ఆధారాలు సమర్పించగా పి.పి, కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, సాక్షులను విచారించిన గౌరవ న్యాయమూర్తి నారాయణ తుది తీర్పుతో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష. రూ. 5వేల500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించి, నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు అప్పటి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కృష్ణకుమార్ , సిఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ . సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లేశం లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# అంగన్వాడి సెంటర్లో స్టేషనరీ పంపిణీ

## పంపిణీ చేసిన లావణ్య జగన్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మంఖల్ గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు ఆధ్వర్యంలో. చిన్నారులకు స్టేషనరీ పలకలు వివిధ రకాల స్టేషనరీలు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది అంతేకాకుండా తల్లిదండ్రులు మరియు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం తుక్కుగూడ కాంట్రాక్టర్ అంగన్వాడి మంఖల్ సి డి పి ఓ శాంతి శ్రీ సూపర్వైజర్ విద్యావతి అంగన్వాడీ టీచర్స్ జి నిర్మల, కే వెంకటేశ్వరి, టీ మమత, హెల్పర్స్ ు- పద్మ, ప్రియాంక, పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన రాజీవ్ నగర్ యువకులు




**నేటి సాక్షి ప్రతినిధి,(కర్లపాలెం) జూలై 07 :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కర్లపాలెం మండలం రాజీవ్ నగర్ గ్రామానికి చెందిన యువకులు మల్లెల చిన్నోడు, మల్లెల కిరణ్, దిలీప్ కుమార్,రాజా ఆధ్వర్యంలో గ్రామ యువకులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణలో మంద కృష్ణ పోరాటం ఎనలేనిదన్నారు. దివ్యాంగుల హక్కుల కోసం కూడా నిరంతరం పోరాడాన్నారు. మంద కృష్ణ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో గాన ప్రభాకర్, కుమ్మరికుంట దాసు, రాజీవ్ నగర్ యువకులు కే సురేంద్ర, చిన్న బాబు, లక్ష్మయ్య, మహేష్, వంశి, జోసెఫ్, సంతోష్, లాజర్, శామ్యూల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలి

## వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు మహిళలకు 60 సీట్లు కేటాయిస్తాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**నేటి సాక్షి రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 07:** ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిఅన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు 153 అసెంబ్లీ స్థానాల్లో మహిళలకు 60 సీట్లు కేటాయిస్తామన్నారు. సోమవారం ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రుద్రాక్ష మొక్కను నాటి వన మహోత్సవం -2025 కార్యక్రమాన్ని అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అటవీ శాఖ, హెచ్ఎండీఏ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వన మహోత్సవం ఫోటో ఎగ్జిబిషన్‌ను వారు తిలకించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది అటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్రమాన్ని తీసుకుని ముందుకు వెళుతుమన్నారు. మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుందన్నారు ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలని, ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలన్నారు. అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుందన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నందునే ప్రభుత్వం అన్నింటిలోనూ వారికి ప్రాధాన్యతనిస్తున్నమన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు, సోలార్ విద్యుత్ రంగంలో ప్రోత్సాహం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, రాష్ట్రంలో వెయ్యి బస్సులను కొని స్వయం సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇచ్చారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించడం ద్వారా బాగుంటుందని వారి చేతుల్లో పెట్టామన్నారు. హైటెక్ సిటీ వద్ద 3.5 ఎకరాల విలువైన స్థలంలో మహిళా సంఘాలకు కేటాయించి తద్వారా వారి ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించామన్నారు. భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు అందరూ అక్కడికి వెళ్లి పరిశీలించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారనడానికి ఇదే ఉదాహరణ అన్నారు. మహిళా సంఘాల్లో చేరడానికి కనిష్ట వయసును 15 సంవత్సరాలకు తగ్గించాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో సభ్యులను 67 లక్షల నుంచి కోటి మందికి పెంచి వారిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. మహిళా సంఘాలకు ఈ ఏడాది 21 వేల కోట్ల రూపాయల మేరకు బ్యాంక్ లింకేజీ ఇవ్వడం జరిగిందన్నారు.నాతో పాటు వేదికపైన ఉన్న వారంతా ఇంట్లో ఏ బియ్యం తింటున్నామో ఆడబిడ్డలు కూడా ఆత్మగౌరవంతో ఉండే విధంగా సన్నబియ్యం అందిస్తూ, అన్ని రంగాల్లో అక్కలు, ఆడబిడ్డలు ముందుండాలని, ఆడబిడ్డలను కాపాడుకోవడమే ఇందిరమ్మ రాజ్యం ఉద్దేశం అన్నారు.స్థానిక సంస్థల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు కల్పించినట్టుగానే భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో మహిళలకు అసెంబ్లీ స్థానాల్లోనూ రిజర్వేషన్లు పెరుగుతున్నాయి. ఆడబిడ్డలను గెలిపించుకునే పూచీ నాది. రానున్న రోజుల్లో ఆడబిడ్డలు రాజ్యాన్ని నడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్య, పిజేటీఎస్ఏయు వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య , జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి, పీసీసీఎఫ్ సువర్ణతో పాటు అటవీ శాఖ, హెచ్ఎండీఏ అధికారులు, వర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ సేవలు మరువలేనిది

### బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఘన సన్మానం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని సొరకాయల పాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి చిన్న బాబు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హరి శంకర్, ఉపాధ్యాయులచే ఘనంగా సత్కరించారు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఇన్చార్జి ఉపాధ్యాయులు జయసుధ, ఉపాధ్యాయులు నళిని,దామోధరం, రామాంజనేయులు, బాలాజీ కుమార్ తదితరులు ఉన్నారు

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మాదిగ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ దండోరా జెండాను, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ ఎగరవేశారు. అనంతరం మహాజననేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న 60వ పుట్టినరోజు మరియు 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని, మాదిగ జాతి బిడ్డలందరూ ఉన్నత స్థాయిలో ఉండాలని, ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి కలకొండ హరీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు సందాల మాధు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము దాసు మాదిగ, ఆకారపు గోపాల్ మాదిగ, కోట వెంకులు మాదిగ, సందాల మట్టయ్య మాదిగ, కోట గామయ్య మాదిగ, కుక్కల గోపి మాదిగ, కోట గురవయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.


# రైతులకు కంది విత్తనాల పంపిణీ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలోని గుల్లకోట రైతువేదికలో వ్యవసాయ శాఖ అధికారి కమల్ల మహేష్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వీటిని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లడుతూ.. ప్రభుత్వం కంది సాగును ప్రోత్సహించేందుకు కంది విత్తనాలను ఉచితంగా పంపిణీ చేస్తోందని రైతులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుని పంట మార్పిడి దిశగా ఆలోచించి కంది పంటను సాగు చేయాలని దీనిని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే అదిక దిగుబడి పొందవచ్చునని సూచించారు. కంది విత్తనాలు కావల్సిన రైతులు పట్టా పాసు పుస్తకంతో పాటు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి రైతు వేదికలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య, మార్కెట్ కమిటీ డైరక్టర్ మహిపాల్ రెడ్డి, రైతులు బంగారయ్య, ధావుల శశి, మారుతి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తుల కోసం కాదు "ఆరడుగుల జాగా కోసం"

### దెబ్బడగూడ స్మశాయవాటిక కోరకు నిరాహార దీక్ష -మాజీ సర్పంచ్. ద్యారంగుల. జంగయ్య



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం దెబ్బడగూడ గ్రామంలో ఆస్తులు అడగడం లేదు మీ యొక్క భూములు అడిగాడం లేదు మనిషి మరణిస్తే కావలిసినదే 6 అంగులల్ల జగ వాటిక్కకోసం మా పోరాటం మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య , రావిచెట్టు వెంకటయ్య, ద్యారంగుల విట్టల్, ద్యారంగుల శ్రీరాములు, ద్యారంగుల సత్యనారాయణ, ద్యారంగుల నగేష్, ద్యారంగుల జంగయ్య, మోడీ యాదయ్య, ఎండీ ఖాసీం, కాస రాజు, కాసా శేఖర్, ద్యారంగుల దర్శన్, రామవత్ జైపాల్ , పులి సత్తయ్య, ద్యారంగుల లక్ష్మయ్య , ద్యారంగుల కిష్టయ్య, మల్లేష్ , ద్యారంగుల శ్రీను , ద్యారంగుల యాదగిరి, ద్యారంగుల జంగయ్య ,రాఘవేందర్ గౌడ్, నీలం బాబు ముదిరాజ్, మల్లెపల్లి బాలరాజ్, మల్లెపల్లి సురేష్, వంక రాజేందర్, మల్లెపల్లి కృష్ణ ,ద్యారంగుల శ్రీనివాస్, వరికుప్పల జంగయ్య, రావిచెట్టు శ్రీనివాస్ రావిచెట్టు అరుణ్ ,సిద్దు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ధనుమకొండ గంగమ్మ ఆలయంలో ఘనంగా జాతర

### గంగమ్మ జాతరలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పరిధిలోని మొరవపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ధనుమకొండ గంగమ్మ ఆలయంలో ఘనంగా గంగమ్మ జాతరను నిర్వహించారు . గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే పులివర్తి నాని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గంగ జాతరకు విచ్చేసిన ప్రజలను, భక్తులను ఆప్యాయంగా పలకరించారు. పాకాల మండలంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మికుల్ని బానిసల్ని చేసేందుకే లేబర్ కోడ్స్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** బీజేపీ అమలు చేయాలనుకుంటున్న లేబర్ కోడ్స్ వలన యజమానులకు పాలకులకు కార్పొరేట్ల లాభాలు తెస్తాయని కార్మిక ఉద్యోగులను కట్టు బానిసలావుగా మార్చడానికే నని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు తెలిపారు. సోమవారం సీఐటీయూ రాష్ట్ర పిలుపు మేరకు జూలై 9 సమ్మె ప్రచారం లో భాగంగా పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో దాదాపు 20 బైక్ లతో మున్సిపల్ గ్రామపంచాయతీ విద్యుత్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ నుండి కలెక్టరేట్ వద్దకు ర్యాలీ గా వెళ్లి లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేబరకొడ్స్ అమలయితే సంఘం పెట్టకునే హక్కు, సమ్మె చేసే హక్కులు ఉండవని, యూనియన్ రిజిస్ట్రేషన్ లు ఉండవని జీతాలు చెల్లింపులు మూడు నాలుగు నెలలయినా ధర్నా ఆందోళనలు చేయకూడదని తెలిపారు. సమ్మె చేస్తే వారం రోజుల వేతనం ఇవ్వకూడదని ఆంక్షలలు ఉండడం దారుణం అన్నారు. అధికారులతో చర్చలు కూడా చేయరని, మేము చెబూతా మామని తెలిపారు ఏన్నో ఏళ్లుగా కార్మిక వర్గం సాధించుకున్న సమ్మె చట్టాలను కార్పొరేట్లకు క్రోని కెపటీలలిస్టులకు దోచిపెట్టడమే ధ్యేయంగా నరేంద్ర మోడి చేస్తున్నాడని తెపిపారు. ఆర్థిక సామాజిక దోపిడీకి తీవ్ర దోపిడీ చేస్తూ సమాజం లో మంచోడని కీర్తిం చే రోజులన్నాయని శ్రమందోపిడికి గురువతున్న కార్మిక వర్గం యొక్క శ్రమ పోరాటం శాస్త్రీ య మార్గం సరైనది కాదన్నారు. జూలై 9 న జరిగే సమ్మె లో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం. లో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ అక్బర్ శంకరయ్య రమేష్ విద్యుత్ రంగం రాష్ట్ర నాయకులు ఏ వి రమణ సుబ్రహ్మణ్యం రాజు గ్రామ పంచాయతీ నాయకులు దేవరాయలు ఏ వి రమణ, మోహన్ హమాలీ నాయకులు మాధవయ్య లు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## రైల్వే కోడూరులో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ!

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరులో, సోమవారం, పట్టణంలో జూలై 9న దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికుల పోరాడే సాధించుకున్న, 29 చట్టాలను, కార్మికులకు వ్యతిరేకంగా, కేంద్ర ప్రభుత్వం, తెచ్చిన నాలుగు లేబర్ కో డులు రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో, ఎండిఓ ఆఫీస్ నుండి, టోల్గేట్ మీదుగా పట్టణంలో, లక్ష్మీ పేరడైజ్ నుండి, రైల్వే స్టేషన్ వరకు, భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జెండా ఊపి ప్రారంభించారు. కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనాలు 26,000 అమలు చేయాలని , అవుట్ సోర్స్, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రైవేటీకరణ ఆపాలని, పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలని, డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలి, 12 గంటలు వద్దు ఎనిమిది గంటలు ముద్దు, తొమ్మిది తేదీన సమ్మె జయప్రదం చేయండి, సిఐటియు జిందాబాద్, సోషలిజం వర్ధిల్లాలి, క్యాపిటలిజం నశించాలి, అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షు.లు సిహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్. ఉపాధ్యక్షులు లింగాల.యానాదయ్య, య-ునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, కనుపర్తికిరణ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, వి సుబ్రహ్మణ్యం, డివిజన్ నాయకులు రమేష, నారాయణ,విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు, హేమంతు, కుమార్ రాజా, వేణు, రాజు, అంకయ్య, ఎం సుబ్బరాయుడు, చంగయ్య, నరసింహ, గ్రామ సేవకుల, వీఆర్ఏ సంఘ, అధ్యక్ష కార్యదర్శులు, కనుపర్తి మణి, కలిసెట్టి లక్ష్మీకర్, కుమార్ ,ఈ,బలరాం, బుల్లేష్, సుబ్రహ్మణ్యం, త్రివేణి, యూనియన్ నాయకులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, విజయ్, బిల్డింగ్ యూనియన్ నాయకులు, బండారు. రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు, పామూరు నవీన్, రాజేష్,, గోవర్ధన్, కేశవులు, ప్రకృతి వ్యవసాయం నాయకులు, గోవిందు, సుబ్బరాయుడు, చంగల్ రాయుడు. తదితరులు పాల్గొన్నారు.



# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలి

## సిపిఐ( ఎం ఎల్ )లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ డిమాండ్

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలని రాయచోటి తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల పేరుతో అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్నా సూపర్ సిక్స్ హామీలను పక్కదారి మళ్లించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాదన్నారు గత నాలుగు రోజులుగా రాయచోటి పట్టణంలో ఇల్లు లేని పేదలను గుర్తించడం జరిగింది అన్నారు వెంటనే పట్టణంలో రెండు సెంట్లు చొప్పున గ్రామాల్లో. మూడు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి ఇల్లులు కట్టించాలని వారు కోరారు. ముఖ్యంగా పాత రాయచోటి దూదేకుల పల్లి సరస్వతి నగర్ బేతలకాలనీ లల్లో వారు పర్యటించారు అన్నారు ఒకే ఇంట్లో రెండు కుటుంబాల వారు కూడ ఉన్నారన్నారు వందల సంఖ్యలో ఇల్లు లేని వారు ఇల్లులు అద్దెకు తీసుకొని వేల రూపాయలు బాడుగులు కట్టలేక నానా అవస్తలు పడుతున్నారన్నారు అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో సిపిఐ( ఎం ఎల్ )లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో రాయచోటి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి స్తాము అన్నారు అనంతరం బాదితులతో కలసి రాయచోటి తహశీల్దార్ నరసింహ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించారు అనంతరం తహశీల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇంటి స్థలం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు రమణ రఘునాథ్ నాయుడు సుజాత లవకుమార్. ఆంజనేయులు పెద్దన్న సుబ్బమ్మ మాన్యకమ్. అబాధితులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు అభినందనలతో మావులూరి విశ్వనాథ్ సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి




# పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**నేటి సాక్షి (కరీంనగర్) :**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్లోని సంఘ భవనంలో కరీంనగర్ డివిజన్ మండలాల కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తు జిపిఎఫ్ సరెండర్ లీవ్ లాంటి అనేక బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఉద్యోగ ఉపాధ్యాయుల ఇబ్బందులను అర్థం చేసుకొని సకాలంలో విడుదల చేయాలని కోరారు ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు కార్యక్రమంలో జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి,శ్రీనివాస్, పెద్ది బీరయ్య, పవన్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస చారి,జలపతి,శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం శ్యామ్ సుందర్,మల్లినాదశాస్త్రి,పరశురామ్,గౌస్ ఖాన్,కరుణాకర్ రెడ్డి,అనిల్ కుమార్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు




# జర్నలిస్టు కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మేడిపల్లి

## టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం



**నేటిసాక్షి ప్రతినిధి సిరిసిల్ల:** సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన TV9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి మద్దతుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముందుకొచ్చారు. సోమవారం నాడు ప్రసాద్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి, తక్షణం ఆర్థికసాయం కింద రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్తో ఫోన్లో మాట్లాడి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, "పత్రికా రంగంలో విశేషంగా సేవలందించిన గార్దాసు ప్రసాద్ మృతి దురదృష్టకరం. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను," అని తెలిపారు.

# ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి. జూలై 7 :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ లోని రాజీవ్ గాంధీ చౌక్ లో. ఎం ఆర్ పి ఎస్ 31 వ అవిర్భావ దినోత్సవన్నీ ఘనంగా జరుపడం జెండా ఎరురావేయడం జరిగినది మంత్రి మల్లేష్ మాదిగ జిల్లా కో ఇంచార్జి మాట్లాడుతూ 30 సంవత్సరాల ఎం ఆర్ పి ఎస్. సుధీర్ఘ పోరాట ఫలితాలు ఆరోగ్యాశ్రీ కార్డు వచ్చింది వికలాంగుల పెన్షన్ పెరిగినది వారికి ఆత్మ గౌరవం తోపాటు హక్కు దక్కినవి వృద్ధులు వితంతువులతోపాటు అనేక విజయాలు సమాజానికి మన పోరాట ఫలితమేనని గుర్తు చేస్తున్నాము మాకు 30 సంవత్సరాలు గ అందగా ఉన్న ప్రతి వర్గానికి కులానికి మతానికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపు తూన్నాము సామాజిక ఉద్యమ నమస్కారం. ఈ కార్యక్రమం లో మంత్రి మల్లేష్ మాదిగ ఎంఆర్పిఎస్ జిల్లా కో ఇంచార్జి నాయకులు జాలంపెల్లి శ్రీనివాస్ కంబాల రమేష్ బన్న మూర్తి నక్క మనోహర్ గోడిసేలా ఎల్లేష్ . వివిధ.పార్టీ ల నాయకులు లేదుగురే శ్యామ్ రావు టిఆర్ఎస్ ఇంచార్జి బి జె ఆర్ సుధాకర్ రావు శంకర్ కోరి భాగ్యలక్ష్మి వొసకుల ఆశీర్వాదము జిల్లాల దుర్గాప్రసాద్ మాదిగ ఇప్ప మురళి విజయ్ కన్నయ్య దుర్గయ్య శంకర్ ఎండి మాజీదు రాజు తదితరులు. పాల్గొన్నారు

# దశదినకర్మ లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 7 :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శేషాద్రి నగర్ లో సోమవారం జరిగిన దశదినకర్మలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. శేషాద్రి నగర్ లో ఉంటున్న చంద్రశేఖర్, వెంకటేష్ తండ్రి కీర్తిశేషులు ధనరాజ్ కోటేశ్వరరావు దశదిన కర్మలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనరాజ్ కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ నివాళులర్పించారు.